## నేరాల నియంత్రణకు కృషి చేయండి : డిఎస్‌పి

మదనపల్లెక్రైం, జనవరి 17 ప్రభాతవార్త:



నేరాల నియంత్రణకు సిబ్బంది కృషి చేయాలని డిఎస్‌పి కేశప్ప అన్నారు. మంగళవారం రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ నేరాల నియంత్రణకు ప్రత్యేకంగా చర్యలు తీసు కోవాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులపై తక్షణం స్పందించాలన్నారు. పెండింగ్‌లోని కేసులు పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. రౌడీషీటర్లు, పాత నేరస్తులకు తరచూ కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు వారి కదికలపై నిఘా ఉంచాలన్నారు. పదే పదే నేరాలకు పాల్పడే వారిపై రౌడీషీట్లు ఓపెన్ చేయాలన్నారు. రాత్రి పూట గస్తీ, పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రూరల్ సిఐ శివాంజ నేయులు, ఎస్ఐలు చంద్రమోహన్, హరిహరప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 18 జనవరి 2023


## జిల్లా కలెక్టర్‌ను కలిసిన రాజంపేట నూతన సబ్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్

-సబ్ కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి.జనవరి17 ప్రభాతవార్త



రాజంపేట నూతన సబ్ కలెక్టర్‌గా మంగళవారం ఉదయం విధులలో చేరిన ఫర్మన్ అహ్మద్‌ఖాన్ రాయచోటి కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్‌ను నేడు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. చింటూరు సబ్ కలెక్టర్‌గా మరియు చింటూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న 2020 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఫర్మన్ అహ్మద్‌ఖాన్‌ని రాజంపేట సబ్ కలెక్టర్‌గా రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసిన విషయం విధితమే. రాజంపేట నూతన సబ్‌కలెక్టర్‌గా విధులలో చేరిన ఫర్మన్ అహ్మద్‌ఖాన్‌కు జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. అనంతరం డివిజన్‌కు సంబందించిన పలు అంశాలపై వారు చర్చించారు. రాజంపేట డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ పేర్కొన్నారు.

## రూ.635 కోట్లతో అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణ టెండర్లలో సిండికేట్?

### సాంకేతిక బిడ్ తెరిచిన నీటిపారుదలశాఖ అధికారులు - 2 సంవత్సరాలకే అర్హత

### నేడో రేపో కమర్షియల్ బిడ్ ఓపెన్

రాజంపేట అర్బన్, జనవరి 17 ప్రభాతవార్త

రాజంపేట మండలంలో చెయ్యేరు నదిపై నిర్మించతలపెట్టిన అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణ పనుల టెండర్లలో గుత్తేదారులు సిండికేట్ అయినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఉన్నతస్థాయిలో రాష్ట్ర పెద్దల సమక్షంలో అన్నమయ్య ప్రాజెక్టు పనులను చేజిక్కించుకొనేందుకు చర్చలు జరిగినట్లు సమాచారం. అన్నమయ్య జిల్లాకు చెందిన కీలక ప్రజాప్రతినిధులతో పాటు రాష్ట్ర పెద్దల మధ్య చర్చల అనంతరం హైదరాబాదులో ఓ ముఖ్యనేత నిర్మాణ సంస్థకు పనులు దక్కేలా ఒప్పందం జరిగినట్లు సమాచారం. ఈ ఒప్పందం మేరకే టెండర్లు జరిగినట్లు తెలుస్తోంది. అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణానికి గత నెల 21న టెండరు నోటిఫికేషన్‌ను రాష్ట్ర జలవనరులశాఖ జారీ చేసింది. ఈ మేరకు టెండర్లు దాఖలు చేసేందుకు చివరిగడువు పూర్తయ్యింది. మంగళవారం జలవనరులశాఖ అధికారులు కడపలో టెండర్లకు సంబంధించిన సాంకేతికబిడ్ ఓపెన్ చేశారు. ఈ పనులు చేసేందుకు హైదరాబాదుకు చెందిన ఎం/ఎస్ రాఘవ కన్‌స్ట్రక్షన్, శ్రీరాజరాజేశ్వరి కన్‌స్ట్రక్షన్ నిర్మాణ సంస్థలు సాంకేతికబిడ్‌లు అర్హత సాధించినట్లు తెలుస్తోంది. నేడో రేపో కమర్షియల్ బిడ్ ఓపెన్ చేసే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు కమర్షియల్ బిడ్‌ను ఓపెన్ చేసేందుకు జిల్లా జలవనరులశాఖ అధికారుల అనుమతి కోసం వేచి చూస్తున్నట్లు సమాచారం. సాంకేతికబిడ్‌కు అర్హత సాధించిన రాఘవ, రాజరాజేశ్వరి సంస్థల మధ్య ఫైనాన్షియల్ బిడ్ పోటీ ఉంటుందనడంలో సందేహం లేదు. ఫైనాన్సియల్‌బిడ్ ఓపెన్ చేసినట్లయితే ఏ మేరకు అంచనా వ్యయం కంటే తక్కువ కోడ్ చేశారా? లేక ఎక్కువ కోడ్ చేశారా? అన్నది స్పష్టత రానుంది. 635.24 కోట్ల వ్యయంతో చేపడుతున్న అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణ పనుల రివర్స్ టెండరింగ్ ప్రక్రియ కూడ 2 రోజుల్లో పూర్తి కానుంది. రెండేళ్లలోగా పనులు దక్కించుకొన్న నిర్మాణ సంస్థ ప్రాజెక్టు పునిర్నిర్మాణ పనులు పూర్తి చేయాల్సి ఉంది.



పునర్నిర్మాణానికి నోచుకోనున్న అన్నమయ్య ప్రాజెక్టు

## రీసర్వే మాడ్యూల్స్ త్వరితగతిన పూర్తి చేయండి

### -అసైన్‌మెంట్ ల్యాండ్ వివరాలను సమర్పించాలి

### -ఓటరు జాబితాలో పెండింగ్ క్లెయిమ్స్ పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి.జనవరి17 ప్రభాతవార్త



జిల్లాలో జరుగుతున్న రీ సర్వే నందలి ముటేషన్స్, ఖాతా కరెక్షన్స్, ఈకేవైసీ ఫీల్డ్ పివోఎల్ఆర్ తదితర మాడ్యూల్స్‌ను గడువులోపు వందశాతం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆర్డీవోలను, తహశీల్దార్‌లను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ మాట్లాడుతూ 26 గ్రామాలలో ము ్యటేషన్, ఖాతా కరెక్షన్స్, క్లరికల్, డిజిటల్ సిగ్నేచర్ తదితర నాలుగు రకాల మాడ్యూల్స్ పూర్తి చేయడం జరిగిందన్నారు. 34 గ్రామాలలో మ్యుటేషన్ పరిష్కారం, 9 గ్రామాల్లో మ్యుటేషన్స్, ఖాతా కరెక్షన్‌లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సంబందిత ఆర్డీవోలు, తహశీల్దార్‌లు ఒకటి రెండు మాడ్యూల్స్ మాత్రమే పెండింగ్‌లో ఉన్న వాటిపై ప్రత్యేక శ్రద్ద పెట్టి వచ్చే వారంలోగా తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అలాగే 71 శాతం ఈకేవైసి పూర్తి చేశారని వందశాతం పూర్తి చేసేలా ఆర్డీవోలు తగు దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలోని 465 గ్రామాలలో 81 గ్రామాలలో మాత్రమే ఫీల్డ్ పిఓఎల్ఆర్ ప్రక్రియను ప్రారంభించారని మిగిలిన అన్ని గ్రామాలలో వెంటనే ప్రారంభించాలన్నారు. విఆర్‌వోలు అందరూ ఫీల్డ్ పివోఎల్ఆర్‌ను పూర్తి చేసే విధంగా ఆర్డీవోలు ప్రత్యేక దృష్టి పెట్టి తగు పర్యవేక్షణ చేయాలన్నారు. స్మశాన వాటికలకు స్థల కేటాయింపులో భాగంగా ఆయన డివిజన్ల నుంచి ఇప్పటికే వచ్చిన 150 ప్రతిపాదనలకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకనూ 54 ప్రతిపాదనలు రావాల్సి ఉందని, వచ్చే శుక్రవారం లోగా ప్రతిపాదనలు పంపించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు జాబితా పెండింగ్ క్లెయిమ్స్ జాగ్రత్తగా పరిశీలించి పరిష్కరించాలని, అలాగే ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో పెండింగ్ ఉన్న 13600 క్లెయిమ్స్‌ను కూడా పరిశీలించి 10 రోజుల్లో పూర్తిగా పరిష్కరించాలన్నారు. ఉద్యోగులు హాజరు నమోదుకు సంబందించి రాష్ట్ర ప్రభుత్వం ఏపిఎఫ్ఆర్ఎస్ యాప్‌ను అందరూ డౌన్‌లోడ్ చేసుకుని ఎన్రోల్ అయి ప్రతిరోజు హాజరు వేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌వో సత్యనారాయణ, కలెక్టర్ ఏవో బాలక్రిష్ణ, సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడ్డ దొంగలు..

## రూ.10.50 లక్షలు స్వాధీనం

### - 2 వారాల్లోనే చోరీ కేసు చేధించిన పోలీసులు



జమ్మలమడుగు, జనవరి 17, ప్రభాతవార్త:

మైలవరం మండలం వద్దిరాల గ్రామానికి చెందిన పి.గురు రవీంద్ర ఇంట్లో గత ఏడాది డిసెంబరు 29వ తేదీన జరిగిన చోరీ కేసును ఎట్టకేలకు జమ్మలమడుగు రూరల్ పోలీసులు చేధించారు. 5 మంది దొంగలను పట్టుకొని రూ.10.50లక్షలు స్వాధీనం చేసుకున్న పోలీసులపై ఉన్నతాధికారులు, స్థానికులు ప్రశంసల వర్షం కురిపించారు. మంగళవారం సాయంత్రం జమ్మలమడుగు డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ నాగరాజు కేసు వివరాలను వెల్లడించారు. 2022 డిసెంబరు 29వ తేదీ వద్దిరాలకు చెందిన గురురవీంద్ర తన ఇంటి బీరువాలో దాచుకున్న రూ.12.65లక్షలు నగదు, 2 బంగారు ఉంగరాలు చోరీకి గురయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు డిసెంబరు 30న కేసు నమోదు చేసిన పోలీసులు అదే రోజు నుంచి విచారణ ప్రారంభించారు. కడప నుంచి వచ్చిన క్లూస్ టీం వేలి ముద్రలను సేకరించి తాజా దొంగల పాత వారే కావడంతో వారు సులభంగా దొరికిపోయారు. వేలి ముద్రల ఆధారంగా అనంతపురం జిల్లా హిందూపురం అనంతమ్మ గారి మహేష్, గుర్రప్ప, సిద్దమ్మ, మంజునాథ్, తాడిపత్రి మండలం బొడాయపల్లెకు చెందిన రాజకుళాయప్పలుగా గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించిన పోలీసులు దొంగల నుంచి రూ.8.50లక్షలు నగదు, 2 మోటారు బైకులు, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు విచారణలో త్వరితగతిన సాధించిన బాధితుని కన్నీళ్లు తుడిచిన జమ్మలమడుగు రూరల్ సీఐ కొండారెడ్డి, తలమంచిపట్నం ఎస్సై గోపీనాథ్‌రెడ్డిలను ఈ సందర్భంగా ఉన్నతాధికారులు ప్రశంసించారు. రెండు వారాల్లోనే కేసు చేధించిన పోలీసులకు వద్దిరాల ప్రజలు సైతం కృతజ్ఞతలు తెలిపారు.

## నాడు-నేడు ఫేస్-2 పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి

### అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తప్పదు

### జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ



కడప ఎడ్యుకేషన్, జనవరి 17, ప్రభాతవార్త:

నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా.. మనబడి "నాడు నేడు" పనులను సకాలంలో పూర్తి చేయాలని జేసి సాయి కాంత్ వర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ సభాభవన్‌లో మనబడి "నాడు నేడు" ఫేస్-2 పనుల పురోగతిపై విద్యాశాఖ, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ ఇంజనీరింగ్ అధికారులతో జేసీ సాయికాంత్ వర్మ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ మనబడి నాడు నేడు రెండవ దశలో భాగంగా జిల్లాలో 40% పైగా పాఠశాలల్లో మంజూరైన టాయిలెట్లు, ఎలెక్ట్రికల్, కాంపౌండ్ వాల్, అదనపు తరగతి గదులు, కిచెన్ షెడ్స్, మేజర్, మైనర్ రిపేర్లు మొదలైన అరురకాల అభివృద్ధి పనులను సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఫోటో క్యాప్చర్ తీసి వారం లోపు పంపించాలన్నారు. రూ.288 కోట్లతో జిల్లా వ్యాప్తంగా 998 పాఠశాలలు, 9 జూనియర్ కాలేజీలలో చేపట్టిన పనులు నాణ్యతలో సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నిర్వహణలో నాణ్యతా లోపాలు వుంటే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా మండల స్థాయిలో మండల విద్యాశాఖ అధికారి, ఇంజనీరింగ్ అధికారి ఎప్పటికప్పుడు ప్రతి పనిని తనిఖీ చేస్తూ నివేదికలందించాలని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఎప్పటికప్పుడు పనుల ఫోటోలను ఆన్లైన్లో ఎస్టిఎంఎస్ లో నమోదు చేసి పంపాలన్నారు. మనబడి నాడు నేడు ఫేస్-1లో వైఎస్ఆర్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి మూడు స్థానాల్లో నిలవగా ప్రస్తుతం జరుగుతున్న ఫేస్- 2 పనుల్లో కూడా మొదటి స్థానంలో నిలపాలన్నారు. దీనికి సంబంధించి ప్రతివారం విద్యాశాఖ, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రతి సమావేశానికి టార్గెట్ లో వెనుకబడిన 15 మండలాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కూడా హాజరవ్వాలన్నారు.సమగ్ర శిక్ష పిడి అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు ఎక్స్పెండేచర్, సెంట్రలీ ప్రోక్యూర్మెంట్ మెటీరియల్స్, ఎలక్ట్రికల్ సామాగ్రి, శానిటరీ వేర్ కు సంబంధించిన ఇన్వాయిస్‌లు, బిల్లులను ఎస్టీఎంఎస్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా విద్యా శాఖ అధికారి చెవ్వలి దేవరాజు, పంచాయతీరాజ్ ఎస్.ఈ. శ్రీనివాసుల రెడ్డి, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ ఈఈ కరుణాకర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, మండల ఇంజనీర్లు, మండల విద్యాశాఖ అధికారులు సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు, సమగ్ర శిక్ష కంట్రోల్ రూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన రాముడు

### ఆనందోత్సహాల మధ్య కనుమ పండుగ



రాయచోటి.జనవరి17 ప్రభాతవార్త

రాయచోటి పట్టణం పాత రాయచోటిలో మంగళవారం కనుమ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలను రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు, ప్రజలు, మహిళలు ఆనందోత్సవాలతో కనుమ పండుగ నిర్వహించడం మరియు ప్రతి సంవత్సరం ఆనవాయితీగా కనుమ పండుగ రోజు చుట్టుపక్కల గ్రామాల రైతులు పాత రాయచోటిలో జరిగే బండలాగుడు పోటీలకు తమ ఎద్దులను తీసుకొచ్చి బండలాగుడు పోటీల్లో పాల్గొంటారు. పోటీల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచిన ఎద్దుల యజమానులుకు బహుమతులు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### చంద్రబాబును కలిసిన మండిపల్లి

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షుడు నారాచంద్రబాబునాయుడును సోమవారం రాయచోటి నియోజకవర్గ టీడీపి యువనాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి రొంపిచర్లలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గం సమస్యలను తెలుగుదేశం కార్యకర్తలు సమస్యలు, వైసిపి నాయకులు అరాచకాలు తదితర అంశాలపై చర్చించినట్లు తెలిసింది

## తండ్రి చేతిలో తీవ్రంగా గాయపడిన అభితేష్‌రెడ్డి బ్రెయిన్‌డెడ్

### - అవయవదానానికి ఎస్పీకి విజ్ఞప్తి - - తక్షణమే స్పందించిన ఎస్పీ అన్బురాజన్

### - పుట్టెడు దు:ఖంలో కూడా మరో ఐదుగురికి పునర్జన్మ కల్పించిన తులశమ్మను అభినందించిన ఎస్పీ

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 17, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు రూరల్ పరిధిలోని నక్కలదిన్నె గ్రామంలో ఈనెల 13న రాత్రి కన్నతండ్రి విచక్షణ రహితంగా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డ బాసిరెడ్డి నరసింహ అభితేష్‌రెడ్డి(16) హైదరాబాదు అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 16న రాత్రి 10.26 గంటలకు బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు ప్రకటించారు. భర్త కుమారుడిని కోల్పోయినా పుట్టెడు దు:ఖాన్ని దిగమింగి మరో అయిదుగురు అభాగ్యులకు పునర్జన్మనిచ్చేందుకు అవయవదానం చేయాలని తల్లి తులశమ్మ సంకల్పించారు. జీవన్ దాన్ ట్రస్ట్ నిర్వాహకులు అపోలో వైద్యులు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బు రాజన్‌కు ఫోన్ ద్వారా మాట్లాడి పోలీసు ప్రక్రియ ముగించి అవయవ దానానికి మార్గం సుగుమం చేయాలని కోరడంతో తక్షణం ఎస్పీ స్పందించారు. వెంటనే హైదరాబాదుకు వెళ్లి త్వరితగతిన పోలీసు ప్రక్రియను వేగవంతంగా ముగించి అవయవ దానానికి ఏర్పాట్లు పూర్తి చేయాని ప్రొద్దుటూరు రూరల్ ఇన్‌ఛార్జి సీఐ యుగంధర్‌ను ఆదేశించారు. రాత్రికి రాత్రి హైదరాబాదుకు బయలుదేరి తెల్లవారు జామున ఆసుపత్రికి చేరుకున్న సీఐ యుగంధర్ పోలీస్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేశారు. అభితేష్ పార్థివ దేహాన్ని జీవన్ దాన్ ట్రస్ట్‌కు అప్పగించారు. తద్వారా గుండె, కాలేయం, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు సేకరించి గ్రీన్ చానల్ ద్వారా గ్రహీతలకు అందించేందుకు జిల్లా పోలీసు శాఖ తరుపున పూర్తి సహకారం అందించారు. భర్తను, బిడ్డను కోల్పోయి ఆవేదనలో ఉన్నప్పటికీ సాటి వారికి సాయపడాలనే సంకల్పంతో తన బిడ్డ అవయవదానం చేసిన తల్లి తులశమ్మను ఎస్పీ అన్బురాజన్‌తో పాటు జీవన్ దాన్ ట్రస్ట్ నిర్వాహకులు, అపోలో వైద్యులు ప్రత్యేకంగా అభినందించారు. అడిగిన వెంటనే స్పందించి పోలీసు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి అవయవదానానికి సంపూర్ణ తోడ్పాటు అందించిన ఎస్పీ అన్బురాజన్‌ను జీవన్‌దాన్ ట్రస్ట్ నిర్వాహకులు, అపోలో వైద్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## అహో ఆంధ్రబోజా... శ్రీకృష్ణదేవరాయ

### రాజంపేటలో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహావిష్కరణ

రాజంపేట అర్బన్, జనవరి 17 ప్రభాతవార్త



తెలుగుజాతి కీర్తి పతాకాన్ని విజయనగరరాజుల కాలంలో విశ్వవ్యాప్తి చేసిన నాటి చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయుల విగ్రహాన్ని మంగళవారం రాజంపేటలో ఘనంగా ఆవిష్కరించారు. రాజంపేట ఎంపి ఎంవి మిథున్‌రెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, రాజంపేట, రైల్వేకోడూరు శాసనసభ్యులు మేడా మల్లి కార్జునరెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, ఎమ్మెల్సీ రామచంద్రయ్య, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి విగ్రహ ఆవిష్కరణకు నాయకత్వం వహించిన మున్సిపల్ వైస్ ఛైర్మన్ మర్రి రవి, పార్టీ నాయకులు నల్లబోతుల ఈశ్వరయ్య, జివి సుబ్బారెడ్డి, మనుబోలు వెంకటేశ్వర్లు, మనుబోలు విజయలక్ష్మీ పాల్గొన్నారు.



## గ్రామాల్లో అభివృద్ధి శూన్యం

### -రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి

రామాపురం.జనవరి17 ప్రభాతవార్త



గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని రాయచోటి నియోజకవర్గం టీడీపి ఇన్‌చార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాచపల్లి పంచాయతీలోని గంగనేరు నాయనివారిపల్లి పొలిమేరపల్లి గ్రామాల్లో మంగళవారం సాయంత్రం రాష్ట్రానికి ఇదేమి కర్మ అనే కార్యక్రమాన్ని రాచపల్లి గ్రామం టిడిపి నాయకులు ఆద్వర్యంలో చేపట్టారు. ఈ సందర్బంగా రమేష్‌కుమార్‌రెడ్డి ఆద్వర్యంలో గంగనేరు టిడిపి నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాయునివారిపల్లి పొలిమేర పల్లె గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అనుసరిస్తున్న పథకాలపై ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు వివరించారు. గ్రామాలలో ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పెట్టారు. ఈ సందర్బంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో ఏ మాత్రం అభివృద్ధి జరగలేదని కేవలం పబ్లిసిటి మాత్రమై వైసిపి ప్రభుత్వం చేస్తోందన్నారు. గ్రామాలలో ఎక్కడ చూసినా తాగునీటి సమస్య వీధి రోడ్లో గ్రామాలకు సంబందించిన మౌళిక సదుపాయాలు ఎక్కడ కనిపించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్‌లకు కేంద్రం నుంచి వచ్చే నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందని ఆయన ఆరోపించారు. అధికార పార్టీ నాయకులు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎక్కడ చూసిన అవినీతి అక్రమాలు వైసిపి నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో పెట్రోల్, డీజిల్ ధరలు తక్కువగా ఉంటే మన రాష్ట్రంలో వాటిపై వ్యాట్ సెస్సు రూపంలో పన్నులు విధించి అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆయన ఆరోపించారు. గృహ నిర్మాణ రంగం కుదేలవుతోందన్నారు. నాసిరకమైన మద్యం బ్రాండ్‌లను అధిక ధరలకు విక్రయిస్తూ మద్యపాన నిషేదం అంటూ ప్రజలు ఆరోగ్యాన్ని నాశనం చేస్తున్నారన్నారు. విద్యుత్ చార్జీలు, నిత్యావసర ధరలు తగ్గాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావలసిందేనన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రైల్వే క్రూ కంట్రోల్‌ను తరలించవద్దు



IVలో

## ప్రజలకు అందుబాటులో 24 గంటలు

### భూ అక్రమాలపై సమగ్ర విచారణ - నూతన సబ్‌కలెక్టర్ ఫార్మన్ అహ్మద్‌ఖాన్

రాజంపేట అర్బన్, జనవరి 17 ప్రభాతవార్త

నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించడమే తన ప్రధాన కర్తవ్యమని రాజంపేట సబ్‌కలెక్టర్ ఫార్మన్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు రాజంపేటకు వచ్చిన సబ్‌కలెక్టర్‌కు ఆర్‌డిఒ డి.కోదండ రామిరెడ్డి, పరిపాలన అధికారి జె.శిరీషాలు స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సబ్‌కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ నెల్లూరులో అసిస్టెంట్ కలెక్టర్‌గా చింతూరులో ఐటిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేసినట్లు పేర్కొన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామన్నారు. భూ అక్రమాలపై ఫిర్యాదులు అందితే సమగ్రంగా విచారించి చర్యలు తీసుకొంటామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సేవలందించేందుకు మీడియా కూడ సహకరించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. మీడియా సహాయా సహకారాలను అందించాలని సూచించారు. ప్రధాన సమస్యలను తన దృష్టికి తీసుకురావాలన్నారు. సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రికి, రాజంపేటకు వచ్చేలా అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్‌కు సబ్‌కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

### సబ్‌కలెక్టర్‌ను కలిసిన బిజెపి నేతలు

రాజంపేట సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అహ్మద్‌ఖాన్‌ను బిజెపి రాజంపేట పార్లమెంట్ ఇన్‌ఛార్జి సాయిలోకేష్, అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్ నాయుడు, ఒబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుపోగుల ఆదినా రాయణ, మహిళామోర్చ జిల్లా అధ్యక్షురాలు బి.సుభద్ర, పార్టీ నాయకులు జికె నాగరాజు, పి.సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు. స్థానిక పరిస్థితులను, ప్రజా సమస్యలను సబ్‌కలెక్టర్‌కు వివరించారు.



రాజంపేట సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎఫ్.అహ్మద్‌ఖాన్

## ప్రొద్దుటూరులో కర్నాటక పోలీసుల గాలింపు..

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 17, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరుకు చెందిన కొందరిని కర్నాటక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎర్రచందనం అక్రమ రవాణాతో సంబంధం ఉన్నట్లు విచారణలో వెల్లడైంది. వారిచ్చిన వివరాలతో ఎర్రచందనం అక్రమ రవాణాతో సంబంధం ఉన్న వారిని అదుపులోకి తీసుకునేందుకు కర్నాటక పోలీసులు మంగళవారం ప్రొద్దుటూరుకు వచ్చారు. వారు పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఫోర్‌వే పనులు వేగవంతం చేయాలి - సబ్ కలెక్టర్

ఓబులవారిపల్లె, జనవరి 17, ప్రభాతవార్త:



కడప - రేణిగుంట 4వే లైన్‌ను వేగవంతం చేయాలని రాజంపేట సబ్ కలెక్టర్ మహ్మద్‌ఖాన్ అన్నారు. మంగళవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం వీసీ కార్యక్రమం ముగిసిన తరువాత రాజంపేట డీఐ బాలాజీతో చర్చించి హైవే భూములకు సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించారు. అన్ని విధాలా రైతులకు పరిహారం అందిందా, వాటి భూమి వివరాలు నివేదికలు పరిశీలించడం జరిగింది, ఎక్కడైనా పెండింగ్ ఉంటే వాటికి పరిష్కార మార్గాలు చూపి లైన్ క్లియరెన్స్ తీసుకురావాలని ఆయన సూచించారు. మంగంపేట, పుల్లంపేట, ఓబులవారిపల్లె, వై.కోట తదితర ప్రాంతాల నుంచి వెళ్తున్న 4 లైన్ వివరాలను పరిశీలించారు.

## ఊరంతా...సంక్రాంతి సంబరాలు

### ఎటుచూసినా ఆవులకు రంగు...రంగు బుడ్డలు

రామసముద్రం, జనవరి 17 ప్రభాతవార్త :



సంక్రాంతి పండుగ సంబరాలను హిందువులు మూడు రోజులు పాటు ఘనంగా జరుపుకొన్నారు. రామసముద్రం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో వేకువజామునే ఆడపడుచులు ఇంటి ముందు గొబ్బెమ్మలు పెట్టి రంగురంగుల ముగ్గులను వేశారు. ఉపవాసాలు ఉండి పండుగ కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం వేకువజామున ఉపవాసాలతో ఆలయానికి వెళ్ళి పూజలు నిర్వహించారు. అదే రోజు మహిళలు ప్రత్యేకం గా పొయ్యిలు ఏర్పాటు చేసి పాలు పొంగించి తీపి పొంగళ్ళు చేశారు. పొంగళ్ళను అందరికి పంచిపెట్టారు. పలు రకాల పిండి వంటలను వండి ఆరగించారు. మంళవారం సాయంత్రం పశువుల పండుగను ఘనంగా నిర్వహించారు. పశువులను రంగులతో కొమ్ములను అలంకరించి, బుడ్డలు కట్టారు. గ్రామం పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్ళారు. ఎక్కడ చూసినా రంగు రంగుల బుడ్డలతో ఆవులు దర్శన మిచ్చాయి. సాయంత్రం కాటంరాజు గుడికి తీసుకెళ్ళి అక్కడ చిట్లా కుప్పలు వేసి రగులుతున్న అగ్గి చుట్టూ ఆవులను తిప్పారు. స్థానిక పూజారులు హాజరైన వారికి ప్రసాదాలు పంచిపెట్టారు. ఆవులు, ఎద్దులు రోగాలు రాకుండా తీర్థాలు, వేప పిండితో తయారు చేసిన అన్నం ముద్దను పంచిపెట్టారు. అనంతరం అక్కడ పూజలు నిర్వహించుకొని ఇంటికి చేరుకొని అలంకరణలో ఉన్న పశువులను గాటిల్లో కట్టి పచ్చిమేత వేశారు. పితికిపప్పుకూర, దోసెలు వండి రుచురుచులతో తిన్నారు. శాఖాహారం కూడా వండి తిన్నారు. మహిళలు గొబ్బియాల్లో.. గొబ్బియాల్లో అంటూ ఇంటింటా వెళ్ళి దానధర్మాలు చేయాలని పాటలు పాడారు. డూడూ బసవన్నను అక్కడక్కడా తిప్పారు. మహిళలు రాత్రి సమయాల్లో కూడా ముగ్గులతో ఇంటిముందు అలంకరణలు చేశారు. ఆవులకు పూలదండలతో అలంకరించి హారతులు ఇచ్చారు. ముగ్గుల పోటీల్లో మహిళలకు బహుమతులు అందుకోవడం జరిగింది.

## డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఉచిత శిక్షణ

మదనపల్లె, జనవరి 17 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేవ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధిసంస్థ(ఏపిఎస్ఎస్‌డిసి) వారి ఆధ్వర్యంలో మదనపల్లెలోని స్థానిక జిఎంఆర్ పాల్‌టెక్నికల్ కళాశాల నందు స్కిల్ హాబ్ సెంటర్స్ ఏర్పాటు చేసి అందులో ఉచితంగా శిక్షణ జరుగుతుందన్నారు. డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సు కింద నిరుద్యోగ యువతీ యువకులకు మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి హరిక్రిష్ణ, పాల్‌టెక్నికల్ ప్రిన్సిపాల్ ఈఎంసి ఆంజనేయులు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు నేటినుంచి జిఎంఆర్ పాల్‌టెక్నికల్ కళాశాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు ఏపిఎస్ఎస్‌డిసి. ఇన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. కోర్సులో 90శాతం అటెండెన్స్ ఉన్న వారికి రూ.1000లు సైంఫండ్ ఇస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 9553202509 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితులు ఆర్డీఓకు మొర

కురబలకోట, జనవరి 17 ప్రభాతవార్త:



అనువైన స్థలంలో అందరికి ఆమోద యోగ్యకరమైన ఇంటినివేశన పత్రాలు మంజూరు చేయాలని ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితులు మదనపల్లె ఆర్డీఓ ఎంఎస్.మురళికి మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితులు అందరూ కలసి మదనపల్లె ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించారు. కురబలకోట మండలం బైసాని వారిపల్లె వద్ద నిర్వాసితులకు ఇంటి నివేశిత పత్రాలు మంజూరు చేస్తామని మండల మండల రెవెన్యూ అధికారులు తమకు తెలిపారని అక్కడ అనుకూలంగా లేదని వాస్తుకు విరుద్ధంగా ఉందని అక్కడ ఇండ్లు నిర్మించుకోని ఎలా గడిచేదని వారు ఆర్డీఓకు విన్నవించారు. ముది వేడు గ్రామంలో ఇంటిస్థలాలు అనువైన చోట మంజూరు చేయాలని వారు ఈ సందర్భంగా విన్నవించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి శీతి భూమిరెడ్డి, సర్పంచ్ సురేంద్ర, నిర్వాసితులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉరుసు ఉత్సవాలు

వాల్మీకిపురం, జనవరి 17 ప్రభాతవార్తః



పీలేరు నియోజకవర్గంలో మైనారిటీల అభివద్ధికి పెద్ద పీఠ వేస్తామని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళ వారం స్థానిక సయ్యద్ మస్తాన్ ఖాజాపీర్ దర్గాకు రాష్ట్ర మైనారిటీ కమిషన్‌చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్‌తో కలిసి ఎమ్మెల్యే హాజరై దర్గాలో వారు ప్రత్యేక పూజలు చేశారు. ఈనెల 19వ తేదీ నుంచి రాజస్తాన్‌లోని ప్రముఖ అజ్మీర్ దర్గా ఉరుసు మహోత్సవాలు ఘనంగా జరగనున్నాయి. ఈఉరుసు ఉత్సవాలకు స్థానిక ముస్లీం మత పెద్దలు వెళ్తున్న దష్ట్యా వారికి ఎమ్మెల్యే ఛాదర్‌ను సమర్పించారు. ఈచాదర్‌ని ముస్లీం మత పెద్దలు అజ్మీర్ దర్గాకు సమర్పించనున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ముస్లీంలంతా ఆరోగ్యంతో అభివద్ధితో ముందుకెళ్లాలని తలచి అజ్మీర్‌కు చాద్‌ను సమర్పించినట్లు తెలిపారు. పీలేరు నియోజకవర్గంలో మైనారిటీల అభివద్ధిని దష్టిలో పెట్టుకుని మసీదులు, షాదీమహల్, అభివద్ధి రాష్ట్ర మైనారిటీ కమిషన్ ఛైర్మన్‌తో కలిసి పనిచేస్తున్నా మన్నారు. ఇప్పటికే కలికిరిలోని మసీదుల అభివద్ధికి రూ.45లక్షల నిధులను ఎంపీ మంజూరు చేశారని గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ నీళ్ల భాస్కర్, మైనారిటీ నాయకులు కలీం, ఆజాద్, జాఫర్, ఖాదరి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## 10 లీటర్లు నాటుసారా స్వాధీనం- ఒకరు అరెస్టు

కేవి.పల్లె, జనవరి 17 ప్రభాతవార్తః

మండలంలో బురుజుకాడపల్లె గ్రామంలో మంగళవారం దాడులు చేయ గా షేక్ నసురుల్లా అతను వద్ద 10 లీటర్ల నాటుసారా కలిగి ఉండగా అరెస్టు చేసి కేసు నమోదుచేసి రిమాండుకు తరలించారు. ఈ దాడులలో పీలేరు ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్, స్బింది హెచ్‌సీ రాఘవయ్య, యోగానంద, పీసీలు సుధాకర్, సురేష్, లోకేష్‌లు పాల్గొన్నారు.

## ఇద్దరు వీఆర్వోలకు పదోన్నతులు

దువ్వూరు, జనవరి 17, ప్రభాతవార్త:

మండలంలో గ్రామ రెవెన్యూ అధికారులుగా పని చేస్తున్న ఇద్దరు వీఆర్వోలకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి లభించింది. దువ్వూరు-1 గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న కె.చంద్రశేఖర్‌రావుకు సీనియర్ అసిస్టెంట్‌గా కలసపాడు తహసీల్దారఉ కార్యాలయానికి బదిలీ చేశారు. అలాగే చిన్నసింగనపల్లె వీఆర్వోగా పనిచేస్తున్న కేవీ ప్రసాద్‌ను జమ్మలమడుగు తహసీల్దారు కార్యాలయానికి సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పించినట్లు మండల ఇన్‌ఛార్జి తహసీల్దారు షఫీ తెలిపారు. వీరిని మంగళవారం రిలీవ్ చేసినట్లు తెలిపారు. అలాగే 8 మంది వీఆర్వోలకు పదోన్నతులు కల్పించినట్లు తెలిసింది. ఖాళీ అయిన 2 వీఆర్వోల స్థానంలో త్వరలో ఇన్‌ఛార్జిలను నియమిస్తామని తహసీల్దారు తెలిపారు.

## సమస్యలుంటే వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలి

బద్వేలు రూరల్, జనవరి 17 ప్రభాతవార్త :

మండల పరిధిలోని అన్ని పంచాయతీరాజ్ శాఖలలో ఆర్బీకే కార్యాలయాలలో పంట కోత ప్రయోజన సహాయం కొరకు రైతులు సమస్యలు ఉంటే వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని వ్యవసాయ సంచాలకులు మర్రిపాటి నాగరాజు, వ్యవసాయ అధికారి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే రైతు భరోసా కేంద్రాల వద్ద సంప్రదించాలని, రాబోయే రబీ సీజన్‌కు సంబంధించి ప్రభుత్వ పథకాలను ఆర్‌బికే కేంద్రాల నందు సలహాలు, సూచనలు పొందాలని సూచించారు. పంట కోత ప్రయోగంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్యతో పాటు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గుట్టమీదపల్లెలో ఉచిత వైద్య శిబిరం



తంబళ్లపల్లె, జనవరి 17, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గుట్టమీదపల్లెలో మంగళవారం డాక్టర్ నిరంజన్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా కంటి వెలుగు హెల్త్ క్యాంప్ అవగాహన సదస్సు జరిగింది. ఎంపీహెచ్‌ఈవో వెంకటరమణ, కంటి వైద్య నిపుణుడు రెడ్డప్పరెడ్డిలు కంటి వైద్యం నిర్వహించి అవసరమైన వారికి కంటి ఆపరేషన్లకు సహకరించారు. మలేరియా, డెంగీ, చికెన్ గన్యా జ్వరాలపై తగు సూచనలు, సలహాలు న్యూట్రీషియన్, అనీమియా, ఆసుపత్రిలో డెలివరీ జరిగేలా చూడాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో అలీమా ఆశా కార్యకర్తలు, రోగులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి అన్నదాన కమిటీ అధ్యక్షుడిగా రమణారెడ్డి

తంబళ్లపల్లె, జనవరి 17, ప్రభాతవార్త:



తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్యకొండ కింద ప్రతి ఏటా జరిగే అన్నదాన కమిటీ అధ్యక్షుడిగా బొడ్రెడ్డి వారి కోట రమణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ఆదర్శ పాఠశాలలో మాజీ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో అన్నదాన కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మహాశివరాత్రికి హాజరయ్యే వేలాది మంది భక్తులకు అల్పాహారం, భోజనం ఏర్పాట్లు కమిటీ సభ్యులు ఐకమత్యంతో పని చేయాలని సూచించారు. మల్లయ్య కొండ ఆలయ నిర్మాణం, రోడ్డు, సౌకర్యంతో పాటు అన్ని రకాలుగా కొండను అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిల కృషి అని కొనియాడారు. అదే విధంగా నూతన కమిటీ ఉపాధ్యక్ష, కార్యదర్శి సభ్యులుగా మిషన్ భాస్కర్ రెడ్డి, సిమెంటు రమచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిల కృషి అని కొనియాడారు. అదే విధంగా నూతన కమిటీ ఉపాధ్యక్ష, కార్యదర్శి సభ్యులుగా మిషన్ భాస్కర్ రెడ్డి, సిమెంటు రమణారెడ్డి, టెక్స్‌టైల్స్ శంకర్‌రెడ్డి, సుబ్బయ్య, రామ్మూర్తిలు ఎన్నిక కాగా అన్నదాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి విజయవంతం చేయండి : రెడ్డప్పరెడ్డి

తంబళ్లపల్లె, జనవరి 17, ప్రభాతవార్త:

టీడీజీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు దివంగత తెదేపా వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు వర్ధంతిని బుధవారం మండల కేంద్రంలో పెద్దఎత్తున జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమం విజయవంతానికి మండలంలోని తెదేపా నాయకులు, మాజీ ప్రతినిధులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు తప్పక హాజరు కావాలని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.

## 108 ఆపరేషన్ ఎగ్జిక్యూటీవ్‌గా చలపతి

మదనపల్లెక్రైం, జనవరి 17 ప్రభాతవార్త:



108 అంబులెన్స్ ఆపరేషన్ ఎగ్జిక్యూటీవ్(ఓఈ) అదికారిగా ఎస్‌వి.చల పతి మంగళవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఇక్కడ పనిచేస్తున్న నాగభూషణం దీర్ఘకాలిక సెలవుపై వెళ్ళడంతో రాజం పేటలో పనిచేస్తున్న చలపతిని బదిలీపై ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో ఆయన మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మెరుగైన సేవలను ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. సేవల్లో అంతరాయం కలిగించరాదన్నారు. ప్రజలు నుండి ఏవైనా ఫిర్యాదులు వస్తే శాఖాపరమైన చర్యలు తీసుకొంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో 108 సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటికి రేషన్ సక్రమంగా పంపిణీ జరగాలి



కురబలకోట, జనవరి 17 ప్రభాతవార్త:

ఇంటింటికి రేషన్ పంపిణీని ఎం డియు ఆపరేటర్లు బాధ్యతతో నిర్వహించాలని తహశీల్దార్ భీమేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో ఎండియు, డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు, ఎండి యు ఆపరేటర్లు సమన్వయంతో పనిచేసి వందశాతం బియ్యం పంపిణీ కార్డుదారు లకు ఇంటివద్దనే పంపిణీ చేయాలన్నారు. ఎంఎల్‌ఎఫ్ పాయింట్ల నుంచి చౌకదుకాణాలకు సరఫరా అయ్యే బియ్యం బస్తాల్లో తరుగులు లేకుండా చూడా లని డీలర్లు విన్నవించారు. ఆథరైజేషన్ రేషన్ ఉన్న డీలర్లు 2023 మార్చి నెలా ఖరులోగా రూ.500లు చెలానా కంటి ఆథరైజేషన్ రెన్యూవల్‌కు ధర ఖాస్తు లు చేసుకోవాలని సివిల్ సప్లై డిటి రెడ్డప్ప డీలర్లకు సూచించారు. సకాలంలో డిడిలు కట్టి గోదాముల్లో నిత్యవసర సరుకులు తూకం వేసుకొని లిఫ్ట్ చేసుకోవాలని ఆర్‌ఓలను తీసుకోవాలని తహశీల్దార్ డీలర్లకు ఆదేశించారు. సమావేశంలో ఎండియు ఆపరేటర్లు, డీలర్ల సంఘం నాయకులు శివరామప్ప నాయుడు, మహమ్మద్‌సాబ్, రాఘవరెడ్డి, డీలర్లు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి గ్రామోత్సవం

చాపాడు జనవరి 17, ప్రభాతవార్త



సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి గ్రామోత్సవం ఆలయ చైర్మన్. మహానంది గారి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. సోమ వారం కనుమ పండుగ సందర్భంగ పారవేటకు బయలుదేరిన స్వామి వారు చియ్యపాడు నుండి గ్రామో త్సవం బసిరెడ్డి పల్లె. తప్పేట ఒబాయపల్లె. రేపల్లె. మొరాయపల్లె. సోమాపురం. పాటిమీద పల్లి. గుంతచిపాడు అనంతరం చియ్యపాడుకు చేరింది. స్వామి వారి గ్రామోత్సవం సందర్భంగా ఊరువాడల భక్తులు భక్తిశ్రద్ధలతో బాణాసంచా పేల్చుతూ. తప్పెట్లు.మేళ తాళాలతో ఊరేగింపు వైభవంగా నిర్వహించారు.

## శభాష్ డిప్యూటీ సీఎం పీపీఏ ఖాజా

కడప ఏడురోడ్లు, జనవరి 17, ప్రభాతవార్త:



డిప్యూటీ సీఎం అంజాద్ బాషాను కలిసి తమ సమస్యలను విన్నవించుకోవడానికి వచ్చిన బాధితులకు అండగా ఉంటూ వారి సమస్యలను విని డిప్యూటీ సీఎం దృష్టికి చేరవేస్తూ సమస్యలను పరిష్కరించబడేలా కృషి చేస్తున్న డిప్యూటీ సీఎం వ్యక్తిగత పీఏ ఖాజాను బాధితులు శభాష్ ఖాజా అంటూ అభినందిస్తున్నారు. డిప్యూటీ సీఎం క్యాంప్ ఆఫీస్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు చదువు రానప్పటికీ వినతులను వ్రాయించి ఇస్తారు. ఈ మధ్య కాలంలో దాదాపు ఐదు మంది వికలాంగులకు వికలాంగుల శాఖ ద్వారా వాహ నాలు అందించారు. ప్రతి విషయాన్ని డిప్యూటీ సీఎం ఆదేశానుసారం నడుచుకుంటున్న ఖాజా అందరి మన్ననలను అందుకుంటున్నారు.

## ఇంటి నిర్మాణం ఖర్చు రూ.5లక్షలకు పెంచాలి

కడప ఏడురోడ్లు, జనవరి 17, ప్రభాతవార్త:



జగనన్న కాలనీ లబ్ధిదారుల న్యాయం కోసం సీపీఐ ఆధ్వర్యంలో దశల వారి పోరాటం ప్రారంభం నేటి నుంచి సంతకాల సేకరణ కరెంటు, నీళ్లతో పాటు మౌలిక సదుపాయాల కోసం ఫిబ్రవరి 6న కలెక్టరేట్ వద్ద ఆందోళన, 22న విజయవాడలో మహాధర్నా జగనన్న కాలనీ లబ్ధిదారులతో సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన నవరత్నాల్లో భాగంగా జగనన్న కాలనీ లో నిర్మాణానికి అవసరమైన కరెంటు, నీళ్లు, మౌలిక సదుపాయాలకు ఏమాత్రం కల్పించలేదని అందువలన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జగనన్న కాలనీలలో ఇంటి నిర్మాణానికి ఇచ్చే రూ.1.80లక్షలను రూ.5లక్షలకు పెంచాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, గుంటి వేణుగోపాల్, నగర సహాయ కార్యదర్శి కేసీ బాదుల్లా, దళిత కుల పోరాట సమితి జిల్లా సభ్యులు సావంత్ సుధాకర్, నానేపాటి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి లింగన్న, నాయకులు హుసేన్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## 21, 22న చెకుముకి రాష్ట్ర సైన్స్ సంబరాలు

### – పోస్టర్ ఆవిష్కరించిన కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి

కడప ఏడురోడ్లు, జనవరి 17, ప్రభాతవార్త:



జన విజ్ఞాన వేదిక (జేవీవీ) చెకుముకి రాష్ట్ర స్థాయి సైన్స్ సంబరాల పోస్టర్ల ను ఆవిష్కరించారు. ఈనెల 21, 22 తేదీల్లో కడపలో చెకుముకి రాష్ట్ర స్థాయి సైన్స్ సంబరాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్ రాహుల్, ఆహ్వాన కమిటీ ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బయ్య, కందుల రాజేశ్వరమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ప్రతినిధులు సరస్వతి, సునీత, కామేశ్వరమ్మ, ప్రేమ్ పాల్గొన్నారు. పోస్టర్ విడుదల కార్యక్రమం అనంతరం చంద్ర ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ జ్ఞానాన్ని పెంచే క్రమంలో జేవీవీ కృషి ప్రశంస నీయ మన్నారు. జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్ రాహుల్ మాట్లాడుతూ రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలకు అవగాహన కల్పించడానికి, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్స హించడానికి జేవీవీ ఈ సంబరాలు నిర్వహిస్తోందన్నారు. ప్రధానంగా యువతను లక్ష్యంగా చేసుకొని వారిలో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకొని వారిలో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించేస్తే సమాజంలో ఆలోచనపరులుగా సరైన జ్ఞానంతో పెరుగుతారన్నారు. చెకుముకి సైన్స్ ఫెస్టివల్ అని పిలవబడే ఒక మెగా సైన్స్ ఈవెంట్‌ను పాఠశాల, మండల, జిల్లా చివరకు రాష్ట్ర స్థాయిలలో నిర్వహి స్తోంది. ఇందులో సైన్స్ జ్ఞానాన్ని పెంపొందించడానికి క్విజ్‌లు, పరీక్ష, ప్రయో గాలు సహా అనేక వినోదాత్మక సైన్స్ కార్యకలాపాలు ఉంటాయన్నారు.

## వ్యక్తిపై కర్రలతో దాడి

మదనపల్లెక్రైం, జనవరి 17 ప్రభాతవార్త :



పొలం వద్ద జరిగిన ఘర్షణలో ఓ వ్యక్తిపై కొందరు వ్యక్తులు కర్రలతో దాడిచేసిన సంఘటన మంగళవారం జరిగింది. బాధితుని కథనం మేరకు వివరాలిలావున్నాయి. మదనపల్లె మండలం రాయుని చెర్వు వడ్డిపల్లెకు చెందిన చలపతి (36) వ్యవసాయ చేస్తుండేవాడు. చలపతి, ఇతని దాయది బాలక్రిష్ణకు వ్యవసాయ బోరులో బాగం ఉంది. మంగళవారం చలపతి కుమార్తెలు లక్ష్మీ, నీలిమాలు బోరు మోటార ఆపేసి బిందెలకు నీళ్ళు పడుతుండగా బాలక్రిష్ణ కుటుంబసభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇరువర్గాల మధ్య వాగ్వివాదం జరిగింది. ఆవేశానికి గురైన బాలక్రిష్ణ, అతని కుటుంబసభ్యులు మరి కొందరు కలసి చలపతిపై కర్రలతో దాడిచేశారు. ఘటనలో గాయపడిన అతన్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు విచారిస్తున్నట్లు తాలూకా పోలీసులు తెలిపారు.

## అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సబబు

వాల్మీకిపురం, జనవరి 17 ప్రభాతవార్తః



గత ఎన్నికల్లో మైనారిటీలు అధిక సంఖ్యలో ఓట్లు వేసి గెలిపించి వైకాపాకు అధికారం కట్టబెడితే అందుకతీతంగా ప్రస్తుతం అధికారంతో కళ్లు మూసుకు పోయిన వైకాపా నాయకులు మైనారిటీలను చిత్రహింసలకు గురిచేయడమే కాకుండా అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సబబని పీలేరు నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్‌బాషా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మైనారిటీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే దుల్హన్ పథకం కింద రూ.లక్ష నగదు ఇస్తామన్న వైకాపా హామీలను తుంగలో తొక్కడమే కాకుండారాష్ట్ర వ్యాప్తంగా ఉన్న షాదీ మహల్ అభివద్ధిని అటకెక్కించారన్నారు. రాష్ట్రంలో మైనారిటీల అభివద్ధిని మరిచి వారిపై అక్రమ కేసులను బనాయించడం ఏమిటని వారు ప్రశ్నించారు. షాదీ మహల్, మసీదుల నిర్మాణానికి రూ.కోట్లు నిధులు మంజూరు చేయడమే కాకుండా నిరుపేద మైనారిటీలను ఆదుకోవడం కోసమే రంజాన్ తోఫాలు ఇచ్చిన ఘనత తెదేపాకే దక్కిందన్నారు. రాబోవు రోజుల్లో వైకాపా ప్రభుత్వానికి ప్రజలే బుద్ధిచెప్పి ఇంటికి సాగనంపడం ఖాయం అన్నారు. అక్రమ కేసులు బనాయించినంత మాత్రాన మైనారిటీలు ఎవరూ భయపడబోమని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో తెదేపా మైనా రిటీ నాయకులు షబ్బీర్, జాఫర్, సాదిక్, షఫీ, సికిందర్, యూసఫ్, కువైట్ సయ్యద్‌బాషా, హనీఫ్, సైదు, సర్దార్, మహమ్మద్ అలీ, జావిద్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన క్రికెట్ టోర్నమెంటు

కేవి.పల్లె, జనవరి 17 ప్రభాతవార్తః



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత వారం రోజులుగా జరిగిన క్రికెట్ టోర్నమెంటు మంగళవారంతో ముగిసింది. ఈసందర్భంగా కేవి.పల్లె పంచాయతీ కుమ్మరపల్లె జట్టుపై ఎంవి.పల్లె పంచాయతీ గుండ్రేవారిపల్లె జట్టు విజయం సాధించింది. ఈసందర్భంగా విజేతగా నిలిచిన గుండ్రేవారిపల్లె జట్టుకు రూ. 21,116 రన్నర్స్‌గానిలిచిన కుమ్మరపల్లె జట్టుకు రూ.10116 నగదు బహుమతిని జడ్పీటీసీ సభ్యురాలు గజ్జల శ్రుతి అందజేశారు. ఈకార్య క్రమంలో వైకాపా మండల యువజన కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, వైకాపా నాయకులు ఎల్లయ్య, హరీష్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జ్యోతిబసు 13వ వర్ధంతి

బద్వేలు జనవరి 17, ప్రభాతవార్త



భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జ్యోతిబసు కాలనీ ప్రజలు ఆధ్వర్యంలో ఈరోజు జ్యోతిబసు గారి 13వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పాటు పనిచేసి దేశంలో అత్యధిక కాలం ముఖ్య మంత్రిగా పనిచేసిన రికార్డు సొంతం చేసుకున్న జ్యోతిబసు జూలై 8 1914న కోల్కత్తాలో జన్మించారని, కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీకి చెందిన జ్యోతిబసు 1977 నుండి 2000 వరకు వరసగా ఐదుసార్లు ముఖ్యమంత్రి పదవిని చేపట్టారణి అంతకుముందు 1967 నుండి 1969 కాలంలో ఉప ముఖ్యమంత్రిగా పని చేశాడన్నారు. సిపిఎం పొలిట్ బ్యూరో నిర్ణయం వల్ల 1996లో దేశ ప్రధానమంత్రి అయ్యే అవకాశాన్ని కోల్పోయినాడు 2000 లో ముఖ్యమంత్రి పదవి నుండి వైదొలిగిన జ్యోతిబసు 17, 2010 న96 సంవత్సరాల వయసులో మరణించాడు. జ్యోతిబసు 23 సంవత్సరాలు 137 రోజులపాటు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన రికార్డ్ ఆయన సొంతం చేసుకున్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎస్. ప్రవీణ్‌కుమార్ పార్టీ నాయకులు వెంకట రామయ్య అనంతమ్మ, గౌతమి, శ్రీరాములు, మస్తాన్ బి, వెంకటేష్, రామయ్య, సుబ్బమ్మ, రవి,వెంకటసుబ్బయ్య, గురయ్యా ఓబులేసు, లక్ష్మి పాల్గొన్నారు.

## తెదేపా జెండాను రెపరెపలాడించాలి

కడప వైద్యవిభాగం, జనవరి 17, ప్రభాతవార్త:



ప్రత్యర్థుల గుండెల్లో సింహస్వప్నమై కడప నియోజకవర్గంలో తెదేపా జెండాను రెపరెపలాడించాలని, పార్టీపటిష్టత కోసం, పార్టీ ద్రోహుల పట్ల కఠినంగా వ్యవహరించు అని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అమీర్‌బాబును ప్రోత్సహించారు. మంగళవారం మంగళగిరిలోని చంద్రబాబు నాయుడు నివాసంలో ఆయన పిలుపు మేరకు కడప నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి వారితో ఏకాంతంగా కడప నియోజకవర్గంలో పార్టీ బలాబలాల గురించి సుధీర్ఘంగా చర్చించడం జరిగింది. కడప నియోజక వర్గంలోని అన్ని వర్గాల ప్రజలను, పార్టీలోని నాయకులను, కార్యకర్తలను కలుపుకొని పార్టీ పటిష్టతకు కృషి చేసి కడప ఎమ్మెల్యే సీటు అధినాయకత్వం పూర్తిగా వెన్నంటే ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. పార్టీలో ఉంటూ పార్టీకి ద్రోహం చేసే వారిని పార్టీ హై కమాండ్ దృష్టికి తీసుకు వస్తే అలాంటి వారిని పార్టీ నుంచి తొలగించేందుకైనా వెనకాడమని నిర్మొహమాటంగా నీకు పార్టీ అండగా ఉండి సహకరిస్తుందన్నారని అమీర్‌బాబు తెలిపారు.

## భావన టౌన్‌షిప్ పనులు నిలిపివేయాలి

### – అఖిలపక్ష నేతల డిమాండ్

కడప వైద్యవిభాగం, జనవరి 17, ప్రభాతవార్త:



కడప నగరం చింతకొమ్మదిన్నె మండలం ఊటుకూరు గ్రామ పొలంలోని మూలవంక వద్ద బుద్ధ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మిస్తున్న భావన టౌన్‌షిప్ వివాదాస్పద భూముల్లో నిర్మితమవుతుందని, దానిని తక్షణమే నిలుపుదల చేయాలని అఖిల పక్ష నాయకులు కడప ఆర్డీవో ధర్మచంద్రారెడ్డిని కలిసి వినితిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నేతలు ఎన్.రవిశంకర్‌రెడ్డి, అవ్వారు మల్లికార్జున, జేవీ రమణ, ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ ఇచ్చిన హామీ మేరకు తక్షణమే రిపోర్టు తెప్పించాలని ఈ మంగళవారం కలెక్టర్‌ను కలిసిన సందర్భంగా కలెక్టర్ ఆర్డీవోను వెళ్లి కలవమని చెప్పారని తెలిపారు. ఆ కారణంగా ఆర్డీవోతో సమావేశమై వివాదాస్పద స్థలాల్లో నిర్మితమవుతున్న భావన టౌన్‌షిప్ భూమి అంతా కూడా ప్రస్తుతం మీ భూమి పోర్టల్‌లో డిస్ప్యూటీ ల్యాండ్‌గా ఉన్న కారణంగా తక్షణమే అక్కడ పనులు నిలుపుదల చేయాలని అఖిలపక్షం విజ్ఞప్తి చేసింది. మొత్తం వ్యవహారంపై పూర్తి స్థాయిలో నివేదిక త్వరగా ఇవ్వాలని కోరింది. దానికి ఆర్డీవో సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్పీపీ నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సర్కిల్‌లోని చెట్ల ఎత్తు తగ్గించాలి

### – మున్సిపల్ ఏవోకు వినతిపత్రం సమర్పించిన టీడీపీ శ్రేణులు

కడప వైద్యవిభాగం, జనవరి 17, ప్రభాతవార్త:



కడప నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లోని చెట్లు అడ్డదిడ్డంగా విద్యుత్తు తీగలు మించి ఎత్తు పెరిగి ఎన్టీఆర్ విగ్రహం కనపడని స్థితికి చేరుకొని సర్కిల్ ఆహ్లాదం కోల్పోయిందని వెంటనే చెట్ల ఎత్తు, అడ్డదిడ్డంగా పెరిగిన కొమ్మలను తొలగించి సర్కిల్ ఆహ్లాదకరాన్ని ప్రజలకు అందించాలని మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ ఏఓకు టీడీపీ నగర ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నాదెళ్ల దస్తగిరి, బీసీ సెల్ నగర అధ్యక్షుడు మల్లికార్జున, మైనార్టీ సెల్ నగర అధ్యక్షుడు ఇమ్రాన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఓబులేసు, నగర 5, 39, 47 డివిజన్ ఇన్‌ఛార్జిలు బండి జయ శేఖర్, గౌస్‌పీర్, జనార్ధన్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బియ్యం ప్యాకెట్లు, నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 17, ప్రభాతవార్త:



శ్రీ గాయత్రి సేవా ట్రస్ట్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ప్రఖ్యాత జ్యోతిష్య పండితులు బ్రహ్మశ్రీ 'వేణు స్వామి' పుట్టిన రోజు సందర్భంగా అనిబిసెంట్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రొద్దుటూరు పట్టణంలోని నిరుపేద దివ్యాంగులకు 25కేజీల బియ్యం ప్యాకెట్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేసి నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గాయత్రి ట్రస్ట్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ట్రస్ట్ సభ్యుడు శివానందరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాత జ్యోతిష్య పండితులు బ్రహ్మశ్రీ వేణుస్వామి గారి పుట్టిన సందర్భంగా ఒక్కో కుటుంబానికి ఒక సోనా మసూరా బియ్యం ప్యాకెట్, నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు అందివ్వడం జరిగిందన్నారు. దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్, చలపతిరావు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందజేసి మానవత్వం చాటుకున్నారని తెలిపారు. కార్య క్రమంలో శ్రీ గాయత్రీ సేవా ట్రస్ట్ ఛైర్మన్ డా.నిగినే వెంకటేవ్వర్లు, ట్రస్ట్ సభ్యులు శివానందరెడ్డి, సుబ్బయ్య, నారాయణ, సృజన్, కంప్యూటర్ సునీల్ పాల్గొన్నారు.

## పనులను పరిశీలించిన రవిచంద్ర

పెద్దమండ్యం జనవరి 17 ప్రభాతవార్త



ఉద్యానవన శాఖ ద్వారా రూ.15లక్షలతో నిర్మాణం చేపట్టిన కలెక్షన్ సెంటర్‌ను మంగళవారం ఉద్యానశాఖజిల్లా అధికారి రవిచంద్రబాబు పరిశీలించారు. పనుల వివరాలు నాణ్యతపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎఫ్‌పిఓ ఆధ్వర్యంలో రైతుల కోసం ఏర్పాటు చేస్తున కలెక్షన్ సెంటరు ద్వారా క్రయవిక్రయాలు స్టోరేజ్‌గా రైతులకు అనుకూలంగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. పనులను వేగవంతగా పూర్తి చేయాలని బిల్లులు సకాలంలో చెల్లిస్తామని అన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఓ తేజశ్విని రెడ్డి, ఎపిఎంఏఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ గంగాద్రి, కార్యవర్గ సభ్యులు,రెడ్డెప్పరెడ్డి, రఘురామిరెడ్డి, డైరెక్టర్ నాగేశ్వర్‌రావ్, కృష్ణమూర్తి, సంఘం రైతులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన కిషోర్‌కుమార్ రెడ్డి

గుర్రంకొండ, జనవరి 17, ప్రభాతవార్త



సోమవారం పీలేరు టి డాబా హోటల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ తెలుగు దేశం నాయకులను మంగళవారం తెలుగుదేశం జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పీలేరు సబ్‌జైలులో వున్న 40 మంది మైనారిటీ కార్యకర్తలను పరామర్శించడానికి పీలేరు కు సోమవారం వచ్చిన విషయం తెలిసిందే. గుర్రంకొండ మండలం మర్రిమాకుల పల్లి గ్రామం మాజీ సర్పంచ్ యస్. రెడ్డెప్పరెడ్డి, అదే గ్రామానికి చెందిన నాయకుడు మల్లెల వెంకట్రమణా రెడ్డితోపాటు మరికొంతమంది టిడిపి నాయ కులు సోమవారం ఉదయం 9గంటలకు పీలేరు బయలుదేరారు. చంద్రబాబును చూసి తిరిగి మధ్యాహ్నం 12గంటల సమయంలో పీలేరు నుండి స్వగ్రామానికి వస్తుండగా పీలేరు సమీపంలోని ఒప్రైవేటు పాఠశాల టిహటల్ దగ్గర ద్విచక్ర వాహనంలో వస్తుండగా టీకోసం కలికిరి మండలం నగిరిపల్లికి చెందిన ఓ కారు ఓవర్‌టేక్ చేసి వీరు ముందు ఎడమవైపుకు తిప్పారు. దీంతో ద్విచక్ర వాహనంలో వస్తున్న యస్. రెడ్డెప్పరెడ్డి, మల్లెల వెంకట్రమనలు కారుకు ద్విచక్ర వాహనం హ్యాండిల్ తగిలి సుమారు 5మీటర్లు కారు ద్విచక్రవాహనాన్ని లాక్కుని వెళ్ళింది. ఈ రోడ్డు ప్రమాదంలో ఇరువురికీ తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన కలికిరిలోని ఓ ఆసుపత్రికి ఇరువురినీ తరలించి చికిత్స చేయించారు. వీరిద్దరినీ పరామర్శిం చడానికి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి మర్రిమాకులపల్లికి రావడం జరి గింది. కిషోర్‌కుమార్‌రెడ్డి రాకతో మండలంలోని టిడిపి నాయకులు మండల అధ్యక్షులు నాయిని జగదీశ్‌కుమార్, ధద్దాల హరిప్రసాద్‌నాయుడు, నాయకులు నౌషాద్ అహ్మద్, బయ్యారెడ్డి, యస్. వెంకటరమన, సురేష్, శ్రీరా ములు, యస్. ప్రభాకర్‌రెడ్డి, సుకంర శేకర్, మురళి, ఎమ్ఎల్ఎన్ మూర్తిరావు, మహాత్మా రెడ్డి, ఏజాజ్ అహ్మద్, మేకల చలపతి, నారాయన, కార్యకర్తలు వచ్చారు.

## కడప బుగ్గవంకపై వంతెనలు నిర్మాణమే ప్రధాన లక్ష్యం

– కడప బుగ్గవంక వంతెనల సాధన కమిటీ ఏర్పాటు

కడప ఏడురోడ్లు, జనవరి 17, ప్రభాతవార్త:



కడప నగరంలోని షహమీ రియా మసీదు పాత లా కాలేజీ వద్ద ఉన్న 2 ప్రధాన వంతెనలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునర్ నిర్మిం చాలని డిమాండ్ చేస్తూ కడప బుగ్గవంక వంతెనల సాధన కమిటీ ఏర్పాటైంది. కడప ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో కమిటీ కోకన్వీనర్ పఠాన్ మహ్మద్ అలీఖాన్ సదరు కమిటీ వివరాలను వెల్లడించారు. కమిటీ కన్వీనర్‌గా ఎస్.హబీబ్, కోకన్వీనర్లుగా పార్టీలు, ప్రజా సంఘాల నాయకులుగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఎన్ఆర్‌సీ జిల్లా జేపీసీ కన్వీనర్ బాబు భాయ్, తెదేపా తరుపున అమీర్‌బాబు, హరిప్రసాద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు పఠాన్ మహ్మద్ అలీఖాన్, సీపీఎం నగర కార్యదర్శి రామమోహన్, సీపీఐ నగర కార్యదర్శి వెంకట శివ, ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి, జనసేన నాయకుడు గౌస్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గుర్రప్ప, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు శ్రీనివాసులు, లోక్‌సత్తా, నాయకుడు కృష్ణయ్య, ఎస్‌డీపీఐ నాయకుడు జహీరుద్దీన్, కోకన్వీనర్లుగా నియ మించినట్లు వెల్లడించారు. కార్యదర్శిగా గఫార్, హబీబ్‌ఖాన్, మగ్బూల్ బాషా, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి షేక్ జియావుద్దీన్, తెదేపా 44వ డివి జన్ ఇన్‌ఛార్జి పఠాన్‌ఖాజాపీర్, దస్తగిర్‌ను నియమించినట్లు తెలిపారు. ఈ కమిటీ దశల వారీగా వంతెనల సాధనకు ఉద్యమాన్ని నిర్మించి ప్రజలు నాయకులు అంద రినీ భాగస్వాములుగా చేసుకొని పని చేస్తుందని వివరించారు. సమావేశంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి మద్ది లేటి, కమిటీ కోకన్వీనర్లు బాబూభాయ్, మహ్మద్ అలీఖాన్, రామ్మోహన్ పాల్గొన్నారు.

## నేడు కానిస్టేబుల్ నమూనా పరీక్ష

జమ్మలమడుగు, జనవరి 17, ప్రభాతవార్త:

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నమూనా కానిస్టేబుల్ పరీక్ష బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని పరీక్షకు సన్నద్ధం అయ్యే అభ్యర్థులు ఈ నమూనా పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని డీవైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు ప్రసాద్ తెలిపారు. జమ్మలమడుగులో ఎన్జీవో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నమూనా కానిస్టేబుల్ పరీక్ష జరుగుతుందని ఈ పరీక్షలు కె.ఎస్.లక్ష్మణరావు సారథ్యంలో నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ నమూనా కానిస్టేబుల్ పరీక్ష ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మరిన్ని వివరాలకు 9912922048, 9100995538 నంబర్లను జంప్రదించాలన్నారు.

## నిర్మాణం పూర్తి అయినా.. నిరుపయోగమే

బి.కొత్తకోట జనవరి 17, ప్రభాతవార్త

బి.కొత్తకోట లో జిల్లాపరిషత్ అతిది గృహం నిర్మించిననాటి నుంచి నిరుపయోగంగానే ఉంది ఈ భవనం అసాంఘిక కార్యకలాపాలకు సాటుగా మారుతోంది. భవనం చుట్టూ ముళ్ళకంపలు,జిల్లేడి చెట్లు మలసి అపరిశుభ్రంగా తయారైంది.భవనానికి ఎప్పుడు తాలాలు వేసి ఉండడంతో రాత్రివేళల్లో భవనం ముందర భాగం తాగడబోతులకు సెల్టర్ గా మారింది. 20 సంవత్సరాల క్రితం ఆదర్శ మండల కేంద్రముగా ఉన్న బి.కొత్తకోటలో జిల్లా పరిషత్ అతిధి గృహాన్ని నిర్మించారు. ఇందుకోసం వంక కోదండ రామిరెడ్డి,వెంకట రెడ్డి లు విలువైన స్థలాన్ని విరాళంగా అందచేశారు. జిల్లాపరిషత్ నిధుల తో భవనాన్ని బాగా నిర్మిం చారు. అయితే నిర్మాణం జరిగి 20 సంవత్సరాలు అవుతున్న భవనం వినియోగం లోకి తీసుకురాకుండా నిరుపయోగంగానే వదిలేశారు.ఓ మంచి భవనాన్ని నిరుపయోగంగా వదిలివేయడం పట్ల అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏదైనా భవనం వినియోగంలో ఉంటే తరచు మెయింటెన్స్ పనులు జరుగుతాయి. కనుక భవనం దెబ్బతినకుండా ఉంటుంది. సబ్ రిజిస్టర్ కార్యాలయానికి, తాహశీల్దార్ కార్యాలయానికి సమీపంలో ఉన్న ఈ భావనాన్ని ఏదైనా ప్రభుత్వ శాఖ కు సంబంధించిన కార్యాలయంగా వినియోగించుకోవడం ద్వారా భవనాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు లేదా తంబల్లపల్లి తాలుకాలోని ఎక్కడ కూడ జిల్లా అధికారులు వచ్చిన ఎంపీలు,మంత్రులు వచ్చిన కొద్దీ సేపు విశ్రాంతి తీసుకోవ డానికి ఎక్కడ ఏ శాఖకు సంబంధించి కూడా అతిధి గృహం లేదు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన భవనాలు అంటే అధికారులకు ఇంత చులకన భావమా అని ఆ భవనాన్ని చూసిన ప్రతి ఒక్కరు అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జిల్లాపరిషత్ అతిధి గృహాన్ని వినియోగం లోకి తీసుకురావాల్సి ఉంది.

## విషం తాగి వ్యక్తి ఆత్మహత్య

బి.కొత్తకోట జనవరి 17, ప్రభాతవార్త



బి. కొత్తకోట మండలంలోని నాయనబావి పంచాయతీ, చెందిన డేరంగుల సుధాకర్ వయస్సు (38) వా స్మాల్ అను విషం తాగి ఆత్మహత్య చేసుకొని మరణనించినట్లు బి.కొత్త కోట పోలీస్ లు తెలిపారు.పోలీస్ ల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక మండలం నాయణభావి కి చెందిన సుధాకర్ (38 )తండ్రి గోవిందు అను అతను తన భార్య సుమారు ఒకటిన్నర నెల క్రితం కువైట్ నుండి పత్రవారిపల్లి కొచ్చింది. సుధాకర్ భార్య కువైట్లో ఉన్నప్పుడు సుధాకర్ కు సంపాదించిన పంపించిన డబ్బులు ఏం చేశావని భార్య అడిగిందని, తన భార్య పంపించిన డబ్బులు నేను మొత్తం మద్యం తాగి ఖర్చు పెట్టేశాను అని సుధాకర్ చెప్పగా అందుకు నిన్నటి దినం సోమవారం తన భార్య మరియు కుటుంబ సభ్యుల్ని మదనపల్లికి సినిమాకి పొమ్మని చెప్పి పంపించినాడు. తాను వా స్మాల్ అను విషమును తాగి ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. బంధువులు ప్రథమ చికిత్స నిమిత్తం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని పోగా అక్కడ ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స నిమిత్తం రుయా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో 108 లోనే చనిపోయినట్లు వారు తెలిపారు., సుధాకర్ మద్యానికి బానిస అయ్యి మద్యంలో వాస్మోల్ ను కలుపుకొని తాగి చనిపోయాడని ఆత్మహత్య చేసుకుని చనిపోయిన సుధాకర్ తమ్ముడు రవి ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి బి విచారణ చేపట్టినట్లు ఈ.కొత్తకోట పోలీసులు తెలిపారు.

## ఫ్రెండ్స్ సేవా సంఘం ఆధ్వర్యంలో గురువులకు సన్మానం

బద్వేలు, జనవరి 17 ప్రభాతవార్త :



ఫ్రెండ్స్ సేవా సంఘం ఆధ్వర్యంలో 1983-84 సంవత్సరంలో చదువు కున్న ఎస్ఎస్ఎస్ విద్యార్థులు ద్వితీయ కలయిక వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వ హించారు. అనంతరం గురువులను సత్క రించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ సేవా సంఘం అధ్యక్షులు లాయం యోగయ్య, ప్రధాన కార్య దర్శి గంగసాని సాంబశివా రెడ్డి మాట్లాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసు కుంటూ ఎంతో సంతోషంగా నేడు కలవడం జరిగిందన్నారు. ఫ్రెండ్స్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు వెళ్ళడం జరుగుతుందన్నారు. గురువులైన తిరుపాలయ్య, సుబ్బరాయుడు, రామగంగిరెడ్డి, కలాం, రామాంజ రెడ్డిలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సేవా సంఘం కోశాధికారి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, గౌరవ సలహా దారులు ఆనంద్‌రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, అదనపు ప్రధాన కార్యదర్శి సుబ్బ రాయుడు, వెంకట సుబ్బయ్య, సూదా వీరభద్రుడు, వేణుగోపాల్ రెడ్డి, రామ మోహన్ రాజు, ధీరావతి, అనిత, సువర్ణ జ్యోతి, గంటా రాజశేఖర్, అయూబ్ ఖాన్, ప్రతాప్, జయరామిరెడ్డి పాల్గొన్నారు. జరగబోయే కార్యక్రమాలలో అనేక మంది మిత్రులు పాల్గొని రాబోవు రోజులలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వ హిస్తామని సేవా సంఘం సభ్యులు తెలిపారు.

## జనవరి నెల బియ్యం 23 వరకు తీసుకోండి

రాయచోటి.జనవరి17 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లాలో జనవరి నెల చౌక దుకాణాల ద్వారా బియ్యం ఈ నెల 23వ తేదీ వరకు ప్రజలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెలలో బియ్యం తీసుకుని కార్డుదారులు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా వచ్చే వాహనం నుంచి తీసుకుని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. బియ్యంతో పాటు కందిబేడలు కిలో 67 రూపాయలు, అరకిలో చక్కెర 17 రూపాయలు, అంత్యోదయ కార్డుకు కేజీ చక్కెర 13.50 రూపాయలు కార్డ్ దారులు చెల్లించాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు.

## పూర్వ విద్యార్థుల అపురూప కలయిక



నందలూరు, జనవరి 17 ప్రభాతవార్త

దాదాపు 40 సంవత్సరాల క్రితం వారంతా ఒకేపాఠశాలలో చదువు కొన్నారు. తర్వాత ఎక్క డెక్కడా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో స్థిరపడ్డారు. మంగళవారం ఆ పాత శాలలో పూర్వ విద్యార్థులు వారి వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకొంటూ గురువులను ఘనంగా సత్కరిం చారు. వివరాల్లోకి వెళితే నందలూరు మండలంలోని పాటూరు జిల్లా పరిషత్ హైస్కూల్ 1984-85 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. అనంతరం అలనాటి గురువులకు పాద పూజ, పూలమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విశ్రాం త ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య, రాధాకృష్ణ, కృష్ణమూర్తి, బాషా మొహి ద్దీన్, రెడ్డిబాషా, పూర్వవిద్యార్థులు ఖాసిం, శివయ్య, నరసింహారావు, మల్లి కార్జున, నాగవల్లి, సుబ్బమ్మ పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం వహిస్తే రద్దుకు సిఫారసు



ముద్దనూరు జనవరి 17, ప్రభాతవార్త

ఇళ్ళను నిర్మించుకునే లబ్దిదారులు, త్వరితగతిన తమ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని లేకుంటే ఆయా ఇళ్ల నిర్మాణాల రద్దుకై, ప్రభుత్వానికి సిఫా రసు చేయడం జరుగుతుందని, ముద్ద నూరు ఎంపీడీవో వెంకటరమణారెడ్డి తెలిపారు.మంగళవారం ఆయన ముద్దనూరు పట్టణంలోని ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు.ఈ సందర్భంగా లబ్దిదారులకు జాగ్రత్తలు తెలిపారు.బేస్మెంట్ కంటే కింద ఉన్న నిర్మాణాలను అలాగే బేస్మెంట్ స్థాయిలో ఉన్న నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని, లేకుంటే ఆయా ఇళ్ల నిర్మాణాల రద్దుకై ప్రభు త్వానికి సిఫారసు చేయడం జరుగుతుందన్నారు. మార్చి లోపు తమ ఇళ్ల నిర్మాణా లను పూర్తి చేసుకోవాలన్నారు. లబ్దిదారులు ఇళ్ల నిర్మాణ విషయంలో నిర్లక్ష్యం వీడాలని లేకుంటే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

దువ్వూరు, జనవరి 17, ప్రభాతవార్త:



కుల మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథ కాలు అందిస్తున్నామని మైదుకూరు ఎమ్మెల్యే రఘు రామిరెడ్డి అన్నారు. మంగళ వారం మండల పరిధిలోని చల్లబసాయిపల్లె గ్రామ సచివాలయంలోని సంజీవరెడ్డి పల్లె, పుల్లారెడ్డిపేట గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం సీఎం జగన్ ప్రభుత్వంపై ప్రజల అభిప్రాయాలు సేకరించారు. గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి సచివాలయానికి రూ. 20లక్షలు కేటాయించామని వాటితో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. సచివాలయ పరిధిలో వచ్చిన మొత్తాలను వివరించారు. కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ సలహాదారుడు ఇరగం రెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, హరినాథ్‌రెడ్డి, పద్మనాభ రెడ్డి, గుడిపాడు ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి, రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్లు అరెస్టు

బి.కొత్తకోట జనవరి 17, ప్రభాతవార్త

మండలంలోని గట్టు పంచాయతీ పాత్రవారిపల్లి గ్రామ సమీపంలోని వేపచెట్టు క్రింద పేకాట ఆడుతున్న 4 మందిని అరెస్ట్ చేసినట్లుబి.కొత్తకోట ఎస్ ఐ రామమోహన్ తెలిపారు. జూదర్లు నుంచి రూ 4100 నగదు స్వాధీనం చేసుకున్నట్లు అయన పేర్కొన్నారు.

## కృష్ణానదీ జలాల యాజమాన్యం బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలి

మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి విజ్ఞప్తి



ప్రొద్దుటూరు జనవరి 17, ప్రభాతవార్త

ఏపీ తెలంగాణ విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తామన్న కృష్ణా నది జలాల యాజమాన్యం బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని, కృష్ణా నదికి ఎలాంటి సంబంధం లేని ప్రాంతమైన విశాఖపట్నంలో ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలపడం అన్యాయమని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి పేర్కొన్నారు మంగళవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కృష్ణానదికి సంబంధించిన శ్రీశైలం ప్రాజెక్టు నాగార్జునసాగర్ ప్రాజెక్టు మరియు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న ప్రాంతం రాయలసీమ జిల్లా అయిన కర్నూలు అన్నారు అలాంటి ప్రాంతంలో బోర్డు ఏర్పాటు చేయకుండా కృష్ణానదికి ఎలాంటి సంబంధం లేని విశాఖపట్నం లో ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సూచించడం సరికాదన్నారు. కృష్ణానది జలాలకు సంబంధించిన సమస్యలపై అన్ని రకాలుగా చర్చించుకునేందుకు కర్నూలు కు అవకాశం ఉందన్నారు దీనికి సంబంధించి కర్నూల్ లో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కేంద్ర జల వనరుల శాఖ మంత్రి గజేంద్ర సింగ్ శకావత్‌లకు లేఖ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కృష్ణా నది జలాల యాజమాన్య ప్రబోర్డును కర్నూలులో ఏర్పాటు చేసేంతవరకు ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఇప్పటికే నంద్యాల లో బోర్డు ఏర్పాటుకు రైతులు ఉద్యమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, ఘంటసాల వెంకటేశ్వర్లు, అమీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి వారికి సైతం సంక్షేమ పథకాల లబ్ది



ప్రొద్దుటూరు జనవరి 17, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తో పాటుగా టిడిపి నాయకులు, కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం ద్వారా నాయకులు ప్రజలను కలుసుకుని ఒరగబెట్టేదేమీ లేదని వైసిపి కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరు లతో మాట్లాడుతూ కొన్ని రోజులుగా టీడీపీ ఇంచార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు పట్టణం లోని శ్రీనివాస నగర్ లో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి తో పాటు తన వెంట నడుస్తున్న టప్పా భాష, ఎస్ ఎం భాష, కరీముల్లా, గోలే తదితర టిడిపి స్థానిక నాయకులకే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన జగనన్న విద్యా జీవన వసతి దీవన హెల్త్ కార్డు డ్వాక్రా మహిళల రుణమాఫీ సున్నా వడ్డీ చేయూత ఇంటి స్థలం అమ్మ ఒడి లాంటి పథకాలు లబ్ధి చేకూరుతున్నట్లు వాటికి సంబంధించిన ఆధారాలను మీడియా ముందు ఉంచారు. నియోజకవర్గం లోని అర్హత గల ప్రతి ఒక్కరికి పథకాల లబ్ధి చేకూరుతుందన్న విషయంలో బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. నిజంగా టిడిపికి చిత్తశుద్ధి ఉంటే అర్హత ఉన్న సంక్షేమ పథకాలు లబ్ధి చేకూరని వారిని గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆయన హితవు పలికారు. కౌన్సిలర్లు కమాల్ భాష సత్యంలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి ముస్తాబు

కడప వైద్యవిభాగం, జనవరి 17, ప్రభాతవార్త:



కడప నగరంలోని ఎన్టీఆర్ విగ్ర హానికి 18వ తేదీన జరిగే వర్ధంతి సందర్భంగా తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు సూచ నల మేరకు మంగళవారం ముస్తాబు చేశారు. నీటితో శుభ్రం చేసి గోల్డ్ రంగు పెయింట్ వేసి అందంగా త యారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా వృద్దులకు అన్నదానం

ఓబులవారిపల్లె, జనవరి 17, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలం మంగంపేట సర్పంచ్ సుధాకర్ కుమారుడు హేమకార్తీక్ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం పెద్దఓరంపాడు గ్రామంలోని జీవన జ్యోతి ఆనంద నిలయం వృద్దాశ్రమంలో వృద్దులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ దాతలు ముందుకు వచ్చి పుట్టిన రోజు మరియు ఏవైనా శుభకార్యక్రమాలు జరిగినప్పుడు దాతలు వృద్దులను ఆదుకునేలా ఆర్థిక సాయం చేయడంతో పాటు వారికి అన్నదానం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో శుభ పరిణామమన్నారు. అనంతరం జీవన జ్యోతి ఆనందనిలయం వ్యవస్థాపకులు పాణ్యం సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆశ్రమంపై మక్కువతో మానవత్వాన్ని చాటి అన్ని విధాలా వృద్దులకు సహాయ సహకారాలు అందించడం ఎంతో హర్షనీయమన్నా రు. అలాగే ప్రముఖ పారిశ్రామికవేత్త, మంగంపేట వైసీపీ నాయకులు గుత్తిరెడ్డి హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఆనంద నిలయంలో ఉన్న వృద్దులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు చేపడుతున్న వారికి మరో సారి ధన్యవాదాలన్నారు. త్వరలో నిత్యా వసర సరుకులు ఏర్పాటు చేసి మానవత్వాన్ని చాటుకుందామన్నారు.

## సీఐటీయూ 17వ అఖిల భారత మహాసభలు జయప్రదం చేయండి

కడప వైద్యవిభాగం, జనవరి 17, ప్రభాతవార్త:

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) 17వ అఖిల భార త మహాసభలు నేటి నుంచి 22వ తేదీ వరకు బెంగళూరు సిటీలో ఐదు రోజుల పాటు జరుగుతున్న మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీనివాస్‌రెడ్డి, బి.మనోహర్ జిల్లా ట్రెజరర్ బి.లక్ష్మీదేవి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ఈ మహాసభలకు ప్రత్యేకత ప్రాధాన్యత ఉందన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ కార్మిక చట్టాలను కాలరాసి ప్రభుత్వ సంస్థలను అమ్మేయడమే పనిగా ఉన్నాయని వారు ఆరోపించారు. ప్రజల ద్వారా ఎన్నికైన ప్రభుత్వాలు ప్రజలకు వ్యతిరేకంగా కార్మికులకు వ్యతిరేకం గా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఈ తరుణంలో ఈ మహాసభలు జరగడం విశేషమని కొనియాడారు. కావునా బెంగళూరు నేషనల్ గ్రౌండ్ వేదికైన ఈ సభలను జయప్రదం చేయాలన్నారు.

## రంగసముద్రం పంచాయతీ రెడ్డినగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం



పోరుమామిళ్ళ రూరల్, జనవరి 17 ప్రభాతవార్త :

రంగసముద్రం పంచాయతీలోని రెడ్డి నగర్ కాలనీలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమం ఎమ్మెల్యే దాసరి సుధ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి నేతృత్వంలో ఎమ్మెల్యే గారు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వారికి వచ్చినటువంటి పథకాలను వారికి వివరించి వారి యోగక్షేమాలు తెలుసుకొని మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యా విధానాలను సంక్షేమ పాలనను వివరించి వారిపై చేస్తున్నటువంటి దుష్ప్రచారాలను నమ్మవద్దని తమ మద్దతు వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఎప్పటికీ ఉండాలని కోరారు. ఈ కార్య క్రమంలో యువ నాయకులు చిత్తాగిరి ప్రణీత్ రెడ్డి జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, ఎంపీటీసీ కల్వకురి రమణ, ఎంపీడీవో నూర్జహాన్, పిఓపిఆర్డి భాస్కర్ బాబు, పంచాయతీ సెక్రెటరీ రాజేశ్వరి, మహబూబ్ పీరా, కొండయ్య, శ్రీకాంత్, సురేష్, రుద్రవరం ప్రసాద్, అంజి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సంపూర్ణారోగ్యంతోనే అభివృద్ధి సాధ్యం ట్రైని కలెక్టర్ రాహుల్ మీనా



ట్రైనీ కలెక్టర్, ఎడిఎమ్‌హెచ్ఓ ఖాదర్‌వలి పరిశిలిస్తున్న దృశ్యం

గోపవరం,జనవరి 17 ప్రభాతవార్త;

సంపూర్ణారోగ్యంతోనే అభివృద్ది సాధ్యం అవుతుందని ట్రైని కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు.మండలంలోని చిన్నగోపవరం శివార్లలో ఉన్న ప్రభుత్వ ఆసు పత్రిని ఆకస్మిక తనిఖీని మంగ్లవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి సంబందించిన పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. దీర్ఘకాలిక వ్యాదుల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం రికార్డు తనికి చేసారు.వైద్యులతో పలు విషయాలను చర్చించారు.

**ఆసుపత్రిని తనికి చేసిన ఎడిఎంహెచ్ఓ,ఖాదర్‌వలి**

మండల ప్రభుత్వాసుపత్రిని మంగ్లవారం అడిషనల్ డిఎమ్‌హెచ్ఓ ఖాదర్‌వలి ఆకశ్మికంగా తనికీ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరి సుభ్రత పర్యవేక్షణా విషయంలో పట్లా ప్రతి ఒక్కరూ బాద్యత వహించాలన్నారు. తేలిక పాటి వ్యాదుల పట్లా నిర్లక్ష్యం చేయ కూడదని ప్రజలకు తెలిపారు. ఆయా గ్రామాలలో ఉన్న ఆరోగ్య సిబ్బంది సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగించు కోవాలన్నారు. అనంతరం ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించరు.కార్యక్రమంలో వైద్యులు నర్మద,సిహెచ్ఓ గౌస్,హెల్త్ సూపర్ వైజర్ శివరామిరెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభిమానులు నడుమ సుగావాసి ప్రసాద్‌బాబు ముందస్తు జన్మదినోత్సవాలు

చిన్నమండెం.జనవరి17 ప్రభాతవార్త



సుగావాసి ప్రసాద్‌బాబు జన్మదినం 18వ తేదీన ఉండగా ఆయన మంగళవారం చిన్నమండెం వచ్చిన సం దర్భంగా ఆయన అభిమానులు ముందస్తు జన్మదిన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుయువత అధ్యక్షుడు తౌహీద్‌ఖాన్, జిల్లా తెలుగు యువత రాంప్రసాద్‌నా యుడు, బాలచంద్రయాదవ్, శంకర, వెంకటశివ, వెంకటరమణ, షాబుద్దీన్, తాజుద్దీన్, సైపుల్లాఖాన్, వాజీద్‌ఖాన్, తంజీర్, నాజీర్, షాదిక్, ఫారూఖ్, ము జావుద్దీన్, జబీబుల్లా, జయశంకర్, అఫ్జల్, బర్కత్, నాజీమ్, సాదిక్, ఫయాజ్, జిల్లా టీడీపి మైనార్టీ నాయకుడు మయానా ఇర్షాద్‌ఖాన్, మన్నేరు రామాంజులు, బడిశెట్టి రవి, ముని, క్రికెట్ క్రీడాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్రవాహనాలు ఢీ : నలుగురికి గాయాలు

చిన్నమండెం.జనవరి17

ప్రభాతవార్త



మండలంలోని వండాడి గ్రామం యర్రగట్లవాండ్లపల్లి సమీపంలో మాండవ్యనది బ్రిడ్జి సమీపంలో రోడ్డుపై మంగళవారం సాయంత్రం రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో నలుగురు తీవ్రంగా గాయపడిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి ఎర్రగట్లవాండ్లపల్లికి చెందిన మహేష్, రాంమహేష్ అను వారు తమ ద్విచక్రవాహనంలో రాయచోటి వైపు వెళుతున్నారు. అదే సమయంలో గణేష్, శ్రీనివాసులు ఎర్రగట్లవాండ్లపల్లికి వెళుతూ బ్రిడ్జి దగ్గర రెండు వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో గణేష్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే మహేష్‌కు వెనుక కూర్చున్న ఇరువురికి కూడా గాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గణేష్‌ను తిరుపతికి తీసుకెల్లినట్లు తెలిసింది. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్‌లు తెలిపారు.

## ఐదుగురు జూదరులు అరెస్ట్

జమ్మలమడుగు, జనవరి 17, ప్రభాతవార్త:



గండికోట గ్రామంలోని హరిత టూరిజం ఎదురుగా మంగళవారం మధ్యాహ నం ఐదుగురు మంగతాయి జూదం ఆడుతున్నారని జమ్మలమడుగు అర్బన్ పోలీసు స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ కె.సుబ్బారావుకు సమాచారం రావడంతో ఎస్ఈబీ ఎస్సై సరస్వతి సిబ్బందితో దాడులు నిర్వహించి వారిని అరెస్టు చేయడం జరిగింది. వారి వద్ద నుంచి రూ.16,640 నగదు స్వాధీనం చేసున్నామన్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

## కంప్యూటర్‌లు ప్రింటర్ విద్యా సామాగ్రి పంపిణీ

రామాపురం, జనవరి17 ప్రభాతవార్త

మండలంలోని బండపల్లి పంచాయతి భయనేని హరిజవాడ వెంక టరెడ్డిగారిపల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్స్, ప్రింటర్‌ను పొత్తుకూరు పల్లికు చెందిన మాజీ రెస్కో చైర్మన్ సదిపిరాళ్ల కృష్ణారెడ్డి ఆ గ్రామ సర్పంచ్ రవిశంకర్‌రెడ్డి స్వగృహంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సంబందించిన కంప్యూటర్, ప్రింటర్‌లు శంకర్‌నారా యణ డిక్షనరీలను 350, విద్యాసామాగ్రిని పంపిణీ చేశామన్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు సైకిల్ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మదర్ హాస్పిట ల్ డా.మదన్‌మోహన్‌రెడ్డి, డా.పద్మజ, మృధుల హాస్పిటల్ డా.మృదుల, డా.క మలాకర్‌రెడ్డి, ఆ పాఠ శాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రరాజు, నరసింహులు, వై.ఎస్.ఆర్.టి.ఎఫ్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ పి.పొట్టిరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ధనుర్మాసంలో హనుమంతునికి విశేష పూజలు

బద్వేలు అర్బన్, జనవరి 17 ప్రభాతవార్త :



ధనుర్మాసం పురస్కరించుకొని పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి మరియు అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి పంచామృతాభిషేకం, ఆకుపూజ, సింధూరం అర్చనతో పాటు పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక ఉభయదాతలుగా రాచపూడి వెంకట రత్నం, సతీమణి సుజాత, సముద్రాల రాజేంద్ర ప్రసాద్, సతీమణి సౌజన్య, ముల్లంగి వెంకటేశ్వర్లు, సతీమణి లీలా కుమారితో పాటు పలువురు ఉభయదాతలకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఉపాధ్యాయురాలు రూపరాజు నాగపార్వతి, భాగవతుల రామకృష్ణ శర్మ, సతీమణి సిరి చందన, సతీష్ కుమార్, సతీమణి లలిత, ఉమా గాయత్రితో పాటు పలువురు స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ నిర్వాహకులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ మాడపూరు రమణ మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు అన్ని రంగాల్లో రాణించాలి

– మున్సిపల్ ఛైర్మెన్ రాజగోపాల్ రెడ్డి

బద్వేలు అర్బన్, జనవరి 17 ప్రభాతవార్త :



క్రీడాకారులు క్రీడలలోనే కాకుండా ఉన్నత చదువులలో కూడా రాణించి అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకున్నపుడే తమ తల్లిదండ్రులు, చదువు చెప్పిన గురువులకు కూడా మంచి పేరు తెచ్చిన వారవుతారని మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని స్థానిక సుభాష్ గాయత్రి జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మంగళవారం సూపర్ 6 క్రికెట్ టోర్నమెంట్‌ను కీ॥శే॥ హజరత్, మధుసూదన్ రెడ్డి జ్ఞాపకార్థం ఆర్గనైజింగ్ లక్కినేని బాబి, ఊరిబిండి జీవన్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి హాజరై 30 మ్యాచ్‌లలో పాల్గొన్న టోర్నమెంట్‌లో మొదటి బహుమతి రాయల్ బుల్లెట్ టీమ్ 10116 రూపాయలు, రెండవ బహుమతి హై స్కూల్ సిక్సర్స్ టీమ్ 5116 రూపాయలు, మ్యాన్ ఆఫ్ ద సిరీఫ్ బహుమతులను వారి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బద్వేలు ప్రాంతంలో క్రీడాకారులు జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ చాటారని, ఇటీవల జరిగిన జిల్లా స్థాయి టోర్నమెంట్‌లో కూడా మంచి బహుమతులు సాధించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభ చాటాలరన్నారు. అనంతరం క్రీడాకారులను వారు అభినందించారు. తదనంతరం పలువురు క్రీడాకారులు పట్టణంలో క్రీడల కొరకు ఒక స్టేడియం ఏర్పాటుకై కృషి చేయాలని మున్సిపల్ ఛైరె మ్‌న్‌కు విన్నవించారు. స్పందించిన ఛైర్మెన్ ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళి స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంగా నరసింహారెడ్డి, సుభాష్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, యద్దారెడ్డి, రామచంద్ర నాయుడుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మైనారిటీల క్యాలెండర్ ఆవిష్కరణ

పీలేరు, జనవరి 17 ప్రభాతవార్తః



ముస్లీం మైనారిటీల నూతన క్యాలెండర్‌ను తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, చల్లాబాబు లు మంగళవారం ఆవిష్కరించినట్లు రాష్ట్ర తెదేపా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం.ఐ హనీఫ్ తెలిపారు. ముస్లీం మైనారిటీల కోసం తెదేపా గతంలో కూడా ఎంతో మేలు చేయడమే కాకుండా అనేక రకమైన పదవులు ముస్లీంలకు వరించేవిధంగా తెదేపా ముందుందని అదే విధంగా ముస్లీం మైనారిటీ కార్పోరేషన్ల ద్వారా అనేక మందికి ఉపాధి కల్పించడంతో పాటు రంజాన్, బక్రీద్‌లకు తోఫాలు కూడా పంచిపెట్టిన ఘనత తెదేపా దే అని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో మైనారిటీ నాయకులు జావిద్, సుభహాన్, జాకీర్, సైయ్యుద్దీన్, సోము, అఫ్రీజ్, నవీన్, అస్లాంలతో పాటు పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## ఆలీని సన్మానించిన పీలేరు సర్పంచి హబీబ్‌బాషా

పీలేరు, జనవరి 17 ప్రభాతవార్తః



రాష్ట్ర ప్రింట్ అండ్ మీడియా సలహాదారుగా నియమితులైన సినీ యాక్టర్ అలీని మంగళవారం తిరుపతిలో పీలేరు సర్పంచి డాక్టర్ హబీబ్ బాష ఘనంగా సన్మానించినట్లు ఆయన తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మైనారిటీలకు సముచిత స్థానం కల్పించడంలో ముందుంది అనడానికి పీలేరు నియోజకవర్గ పరిధిలోని మైనారిటీ నేత డాక్టర్ ఇక్బాల్ అహ్మద్‌కు రాష్ట్ర మైనారిటీ కార్పోరేషన్ ఛైర్మన్‌గా, పలువురు ముస్లీం మైనారిటీలకు రాష్ట్ర స్థాయి జిల్లా పదవులను కల్పించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికే దక్కుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా రాష్ట్ర చలనచిత్ర మీడియా సలహాదారుగా సినీ యాక్టర్ అలీకి పదవిని కట్టబెట్టడంలో కూడా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాధాన్యత ఇవ్వడమే నిదర్శనమన్నారు. ఈకార్యక్రమంలో పలువురు మైనారిటీ నేతలు పాల్గొన్నట్లు సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా తెలిపారు.

## చేతకాని వారే వ్యక్తిగత దూషణలకు దిగుతారు

– చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి

జమ్మలమడుగు, జనవరి 17, ప్రభాతవార్త:



చేత కాని వారే వ్యక్తిగత దూషణలకు దిగుతారని జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వారం రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో నాగసుబ్బారెడ్డి, ఓబులేసు, డ్రైవర్ విజయ్‌కుమార్‌లు చనిపోవడం చాలా బాధాకరమన్నారు. విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి పోలీసు అధికారులతో మాట్లాడుతుండగానే ఎమ్మెల్యే వచ్చి శవ రాజకీయం చేసిన విషయం ప్రజలకు తెలిసిందే అన్నారు. మృతుల కుటుంబాలకు రూ.లక్ష ఇచ్చి ప్రభుత్వం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.5లక్షలు పరిహారం ఇప్పించడం సంతోషమైన విషయం. ప్రభుత్వం ఇచ్చిన పరిహారం జగన్ సొంత డబ్బు కాదు. ప్రజల డబ్బు జగన్‌రెడ్డి కూడా జమ్మలమడుగు నియోజకవర్గంలో అన్ని ప్రమాదాలకు సాయం చేసి ఉంటే బాగుండేదన్నారు. ఎమ్మెల్యే కేవలం విగ్రహాలకు దండాలు పెట్టడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని మాపై, దేవగుడి వారిపై విమర్శలు చేయడం మానుకోవాలని చేతకాని వారే ఇలాంటి దూషణలకు దిగుతారని ఇలాంటి నీచ రాజకీయాలు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహదేవరెడ్డి, నాగిరెడ్డి, భక్త వత్సలరెడ్డి, సజంన్న, గంగన్న, శివారెడ్డి, కుళాయప్ప, కొండారెడ్డి, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే క్రూ కంట్రోల్‌ను తరలించవద్దు

నందలూరు, జనవరి 17 ప్రభాతవార్త

నందలూరు రైల్వే కేం ద్రంలోని క్రూ కంట్రోల్ తర లించవద్దని రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి వినతి పత్రం అందజేయడం జరిగిం ది. మంగళవారం బోయనప ల్లెలోని రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డి స్వగృహంలో ఎమ్మెల్యే, నందలూరు ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దిరెడ్డి మిథున్‌రె డ్డికి జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యదర్శి సయ్యద్ అమీర్ ఆధ్వర్యంలో కలవడం జరిగింది. క్రూ కేంద్రాన్ని యర్రగుంట్లకు వద్దని తద్వారా నందలూరు రైల్వే కేంద్రం నిర్మాణు ష్యంగా మారుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే లోకోషెడ్ మూత పడడంతో ప్రత్యక్షం, పరోక్షంగా వేలాదిమంది నష్టపోయారని ప్రస్తుతం బ్రిటీష్ పరిపాలన నుండి నందలూరు రైల్వే కేంద్రానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, అలాంటి రైల్వే కేంద్రంలోని క్రూ కంట్రోల్ కేంద్రాన్ని తరలించడం దారుణమన్నారు. అలాగే కరోనా ముందు అన్ని రైళ్లు నిలుపుదల చేసేవారని, కరోనా అనంతరం రైళ్ల నిలుపుదల లేకుండా చేశారని, అన్ని రైళ్లు ఆగేలా చూడాలని ఎంపిని కోరారు. దీంతో స్పందించిన ఎంపి వెంటనే రైల్వే జనరల్ మేనేజర్‌తో ఫోన్లో మాట్లాడి నందలూరు క్రూ కేంద్రాన్ని ఇతర ప్రాంతాలకు తరలించడం తగదని ఆ నిర్ణయాన్ని విరమించుకోవాలని సూచించారు. ఇప్పటికే నందలూరు అన్నిరకాలుగా నష్టపోయిందని, ఇలాంటి తరుణంలో చాలా కాలంగా ఉన్న క్రూ కేంద్రాన్ని తరలించడం ఎంతవరకు సబబన్నారు. ప్రజల ఆకాంక్ష, విజ్ఞప్తి మేరకు కేంద్రాన్ని తరలించవద్దని తెలిపారు. ఢిల్లీకి వెళ్లి రైల్వేమంత్రితో పాటు బోర్డు ఛైర్మన్‌ను కలుస్తామని, అన్ని రైళ్లు నిలుపుదలకు కృషి చేస్తామని ఎంపి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నందలూరు కోఆప్షన్ సభ్యులు కలీమ్, రాష్ట్ర బిసి నాయకులు హిమగిరినాథ్, జిల్లా బిసి నాయకులు తుమ్మల శ్రీధర్‌గౌడ్, మైనార్టీనాయకులు మన్సూర్ పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన సుగవాసి ప్రసాద్‌బాబు

చిన్నమండెం.జనవరి17 ప్రభాతవార్త



సంక్రాంతి సంబరాలలో భాగంగా సుగవాసి ప్రసాద్‌బాబు చిన్నమండెం మండలం కస్పాలో స్పాన్సర్స్ ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు మంగళవారం బహుమతులు పంపిణీచేశారు. ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్‌బాబు మొదటి బహుమతి చిన్నమండెం టౌన్ విన్నర్స్ 25వేల రూపాయలు, 2వ బహుమతి చిన్నమండెం మండలం బలిజపల్లి వారికి రన్నర్ 12500 రూపాయలు, మ్యాన్‌ఆఫ్‌దిమ్యాచ్ షేక్ షమీర్, మ్యాన్‌ఆఫ్‌ది సిరీష్ నిరంజన్‌కు బహుమతులు మాజీ టీటిడి పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు చేతులు మీదుగా అందజేశారు. ఈ టోర్నమెంట్‌లో 16 జట్లు పాల్గొన్నాయి. అనంతరం క్రికెట్ జట్ల సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుయువత అద్యక్షుడు తౌహీద్‌ఖాన్, జిల్లా తెలుగు యువత రాం ప్రసాద్‌నాయుడు, బాలచంద్రయాదవ్, శంకర, వెంకటశివ, వెంకటరమణ, షాబుద్దీన్, తాజుద్దీన్, సైపుల్లాఖాన్, వాజీద్‌ఖాన్, తంజీర్, నాజీర్, షాదిక్, ఫారూఖ్, ముజావుద్దీన్, జబీబుల్లా, జయశంకర్, అఫ్జల్, బర్కత్, నాజీమ్, సాదిక్, ఫయాజ్, జిల్లా టీడిపి మైనార్టీ నాయకుడు మయానా ఇర్షాద్‌ఖాన్, మన్నేరు రామాంజులు, బడిశెట్టి రవి, ముని, క్రికెట్ క్రీడాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

## వడ్డెరల ఐక్యత సాధిస్తా...

–కన్వీనర్ వడ్డె వెంకట్



రాయచోటి.జనవరి17 ప్రభాతవార్త

స్థానిక ప్రీతమ్ రెసిడెన్సీ లో వడ్డెర సాధికారిక సమితి ఆధ్వర్యంలో వడ్డెర్ల ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా రాష్ట్ర వడ్డెర సాధికారిక సమితి కన్వినర్ వడ్డె వెంకట్ పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 50 వేల జనాభా ఉన్న వడ్డెరలకు రాయచోటి నియోజవకర్గంలో ప్రాతినిధ్యం అంతంత మాత్రమే ఉండటం బాధాకరమన్నారు. వడ్డెర కులస్తుల ఆత్మాభిమాన చిహ్నామయిన వడ్డె ఓబన్న విగ్రహానికి ఆయన పూలమాలను వేసి నివాళులర్పిం చారు. ఈ సమావేశం సామాజిక కార్యకర్త కుర్రపోతుల జీవానందం మరియు రాష్ట్ర వడ్డెర సాధికారిక సమితి మెంబర్ పల్లపు నాగార్జున ఆధ్వర్యంలో నిర్వహిం చారు. సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొని వడ్డెర్ల ఐకమత్యం గురించి మా ట్లాడిన ఆయన భవిష్య త్తులో వడ్డెరలు ఎలా ముందుకెళ్లాలో తన వద్ద కార్యా చరణ ఉందన్నారు. వడ్డెరలకు న్యాయం దకే ్కవరకు తన వంతు కృషి చేస్తాన న్నారు. ఈ సందర్భంగా వడ్డెరల మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్‌గా కుర్రపోతుల జీవానందంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సాధికారక సమితి ప్రెసిడెంట్ నారాయణ, బీజేపి మోర్చా నాయకుడు శివప్రసాద్, సీనియర్ పాత్రికేయులు నాగేశ్వరరావు, శంకర్ నారాయణ, కుర్రపోతుల నాగరాజు, బీసి సెల్ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు వి.సోమశేఖర్, రఘుపతి, రాజశేఖర్, వెంకటేష్, రవిశంకర్ పాల్గొన్నారు.

## కడప-బెంగళూరు రైలుమార్గం మాటేమిటి?

– తులసిరెడ్డి

వేంపల్లె, జనవరి 17, ప్రభాతవార్త :



కడప-బెంగళూరు రైలుమార్గంపై దృష్టి సారించాలని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. సికిందరాబాద్-విశాఖపట్టణం వందేభారత్ రైలును సోమవారం ప్రధాని ప్రారంభించడం హర్షణీయమని, అయితే కడప-బెంగళూరు రైలు మార్గంపై కూడా దృష్టి సారించాలన్నారు. 2006-07 ఆర్థిక సంవత్సరంలో 268కి.మీల. పొడవుతో రూ.30.38కోట్ల అంచనాతో కాంగ్రెస్ ప్రభుత్వం కడప, పెండ్లిమర్రి, రాయలసీమ, మదనపల్లె, బెంగళూరు నూతన బ్రాడ్‌గేజ్ రైలుమార్గాన్ని మంజూరు చేసిందన్నారు. కాంగ్రెస్ పాలనలో కడప నుండి పెండ్లిమర్రి వరకు రూ.351కోట్లు ఖర్చు చేసి రూ.21.30కిలోమీటర్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. కేంద్రంలో భాజపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిధులు విడుదల కాక ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని తెలిపారు. అదే విధంగా కాంగ్రెస్ పాలనలో మంజూరైన కోటిపల్లె-నరసాపురం బ్రాడ్‌గేజ్ రైలుమార్గం పనులు కూడా భాజపా పాలనలో నిలిచిపోయాయన్నారు. ఇప్పటికైనా కడప-బెంగళూరు, కోటిపల్లె-నరసాపూర్ నూతన బ్రాడ్‌గేజ్ రైలు మార్గాలపైన, విశాఖ రైల్వేజోన్ ప్రారంభం పైనా దృష్టి కేంద్రీకరించాలని ప్రధాని మోదీకి తులసిరెడ్డి సూచించారు.

## మెరుగైన వైద్యసేవలు అందించాలి

దువ్వూరు, జనవరి 17, ప్రభాతవార్త:



పీహెచ్‌సీకి వచ్చే రోగులకు సకాలంలో మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని జిల్లా అదనపు వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి ఎస్.ఖాదర్‌వల్లీ అన్నారు. మంగళవారం ఆయ న దువ్వూరు పీహెచ్‌సీని తని ఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో ఉన్న సౌకర్యాలు పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణం, గదులు, సేవలు గురించి అక్కడి సిబ్బందిని, రోగులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిగత పరిశుభ్ర త పాటించాలని, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పీహెచ్‌సీలో 24 గంటలు నీటి సరఫరా ఉండాలని తెలిపారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలు వంద శాతం పూర్తి చేయాలని, కష్టతరమైన గర్భిణీల పట్ల మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు.కార్యక్రమంలో వైద్యాధికారి డా.సమీరా, వైద్యసిబ్బంది శివరామయ్య, మురళీధర్‌మూర్తి, మేరీ సువర్ణ, బయన్న పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన జగన్‌రాజు

నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు అధినేత ఆదేశం

రాజంపేట అర్బన్, జనవరి 17 ప్రభాతవార్త



రాజంపేట నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు అంకితభావంతో పనిచేయాలని తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఆదేశించారు. చిత్తూరు జిల్లా పర్యటనలో ఉన్న పార్టీ అధినేతను రాజంపేట నియోజకవర్గ పార్టీ సీనియర్‌నేత చమర్తి జగన్‌మోహన్‌రాజు కలిశారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత నిత్యం ప్రజల్లో ఉంటూ అధికారపార్టీ ప్రజావ్యతిరేక విధానాలపై గలం విప్పాలని ఆదేశించినట్లు జగన్‌రాజు పేర్కొన్నారు. కార్యకర్తలకు అండగా నిలవాలని సూచించారన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆదేశించారన్నారు. పార్టీ అధినేత ఆదేశాల మేరకు నియోజకవర్గవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని జగన్‌రాజు పేర్కొన్నారు.

## అలగనూరు శేషమ్మకు నివాళులర్పించిన ఎంపి, ఎమ్మెల్యే

రాజంపేట అర్బన్, జనవరి 17 ప్రభాతవార్త



రాజంపేట మండలం ములక్కాయలపల్లెలోని వైకాపా నేత అలగనూరు రాజశేఖర్‌రాజు మాతృమూ ర్తి శేషమ్మకు రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొర్కముట్ల శ్రీనివాసులు నివాళులర్పించారు. ఐదు రోజుల క్రితం శేషమ్మ అనారోగ్యం తో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని ఎంపి, ఎమ్మెల్యేలు రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భూపేష్

జమ్మలమడుగు, జనవరి 17, ప్రభాతవార్త:



మైలవరం మండలం వద్దిరాల పంచాయతీ పరిధి లోని దన్నవాడ గ్రామంలో మంగళవారం ఇదేం కర్మ కార్యక్రమాన్ని జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం పెరిగిన ధరలు, నిత్యావసరాలు, పెట్రోలు, డీజిల్, కరెంటు ఛార్జీలు, బస్సు ఛార్జీల పెరుగుదలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

## వాజ్‌పేయినగర్ అభివృద్ధికి ఎంపి సుజనాచౌదరి 20 లక్షలు మంజూరు

రాజంపేట అర్బన్, జనవరి 17 ప్రభాతవార్త



గత పదేళ్లుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోని రాజంపేట రైల్వేస్టేషన్ సమీపంలోని వాజ్‌పేయినగర్‌లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు రాజ్యసభ సభ్యులు వై.సుజనాచౌదరి 20లక్షలు ఎంపి ల్యాడ్స్‌కు చెందిన నిధులు మంజూరు చేసినట్లు బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎన్.రమేష్‌నాయుడు తెలిపారు. ఈ మేరకు ఎంపి నిధులతో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు మంగళవారం భూమిపూజ చేశారు. త్వరలోనే మంజూరైన నిధులతో పనులు చేపడతామని పేర్కొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి

–మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి

రాయచోటి.జనవరి17 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అద్యక్షుడు కీర్తిశేషులు నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా బుధవారం లక్కిరెడిపల్లిలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి కోరారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని ఈ విషయం గ్రహించి తాము రక్తదాన శిబిరం క్యాంప్ ఏర్పాటు చేశామన్నారు.

## త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తా

ఎమ్మెల్యే రాచమల్లు



రాజుపాళెం, జనవరి17,ప్రభాతవార్త.

మండల పరిధిలోని టం గుటూరు గ్రామత్రాగునీటి సమస్యను పరిష్కరించుతానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి గ్రామస్తులకు హామి ఇచ్చారు.మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం వైసిపి నాయకులు గౌతంరెడ్డి,వెంకటసుబ్బారెడ్డి ఆద్వర్యంలో జరిగినది.ఈకార్యక్రమంలో పాల్గోన్న ఎమ్మెల్యే రాచమల్లు గడపగడపకు తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈసందర్బంగా గ్రామస్తులు ప్రదానంగా త్రాగునీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకురాగా స్పందిచిన ఆయన ఒక కోటి 20లక్షలతో నిధులు మంజూరు అయినట్లు తెలిపి త్రాగునీటి సమస్య లేకుండా చూస్తానని ప్రజలకు హామి ఇచ్చారు. గ్రామంలో ఆయనకు ప్రదాన కూడలిలో క్రేన్ సహాయంతో భారీగజమాలతో స్వాగతం పలికి, సత్కరించి వారి అభిమానంను చాటారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి,జడ్పిటిసి సభ్యురాలు అంజనీకుమారి, పోరెడ్డినరశింహ్మారెడ్డి, సూర్యనారాయణరెడ్డి, వెంకటరెడ్డి జ్ఞానానందం, మధుసూధన్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, రంగారెడ్డి, రాజారామ్మోహన్‌రెడ్డి, గోవర్దన్‌రెడ్డి యంపిడిఓ సయ్యద్‌హుస్సీషా, ఇతర మండల గ్రామస్థాయి అధికారులు, వైసిపి నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## ఆర్జేడీకి వీడ్కోలు పలికిన పీఆర్టీయూ నాయకులు

– ప్రతాప్‌రెడ్డికి స్వాగతం

కడప ఎడ్యుకేషన్, జనవరి 17, ప్రభాతవార్త:



పాఠశాల విద్య కడప ప్రాంతీయ సంయుక్త సంచాల కులుగా పని చేస్తూ ఏపీ మో డల్ స్కూల్ జాయింట్ డైరెక్ట ర్‌గా బదిలీపై వెళ్తున్న మార్తా ల వెంకట కృష్ణారెడ్డిని మంగ ళవారం సాయంత్రం కడపలో పీఆర్టీఈయూఏ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ కొండూరఉ శ్రీనివాసరావు, సంబేపల్లె హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, పీఆర్టీయూ ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. దాదాపు మూడు న్నర సంవత్సరాల పాటు ఆర్జేడీగా విద్యాభివృద్ధికి విశేష కృషి చేశారని ఈ సందర్భంగా వారు ఆయన చేసిన సేవలను కొనియాడారు. నూతనంగా కడప ఆర్జేడీగా బాధ్యతలు స్వీకరించిన బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పీఆర్టీఈయూ రాష్ట్ర క్రమశిక్షణ సంఘ ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డితో మాట్లాడుతూ ఉపాధ్యాయులకు 2500 రూపాయల ప్రత్యేక అలవెన్సుతో తాత్కాలికంగా కేటాయించిన స్థానాలతో కాకుండా శాశ్వతంగా పదోన్నతులు ఇవ్వాలని కోరారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రధానోపాధ్యాయులను పర్యవేక్షణకు మాత్రమే పరిమితం చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో ప్రస్తుతం ఉన్న యాప్‌ల భారాన్ని తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కురాకు రవీంద్ర, జిల్లా నాయకులు చింతల్‌రాయుడు, చలపతిరాజు, మాతంగి నాగరాజు, బీసీ సుబ్బరాయుడు, వెంకటేశ్వర్లు, రెడ్డయ్యరెడ్డి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య ధ్యానమందిరంలో సంకీర్తనల ఆలాపన

రాజంపేట అర్బన్, జనవరి 17 ప్రభాతవార్త



పదకవితా పితామహుడు అన్నమాచార్యుని ధ్యాన మందిరంలో మంగళవారం బెంగుళూరుకు చెందిన అన్న మాచార్య సంకీర్తన సేవాసమి తి మహిళలు సంకీర్తనలు ఆలపించారు. ఈ మేరకు వారికి తాళ్లపాక చరిత్ర, అన్నమయ్య ధ్యానమందిరాన్ని బిజెపి రాజంపేట పార్లమెంట్ ఇన్‌ఛార్జి సాయిలోకేష్ వివరించారు. తన సంకీర్తనలతో ప్రజల్లో అజ్ఞానందకా రాలను తొలగించడమేగాకుండా ఆధ్యాత్మికతకు భక్తి పారవశ్యాన్ని ప్రజల్లో నింపేందుకు తన సభ్యత్వం ద్వారా కృషి చేశారన్నారు. సమాజంలోని అసమానతల ను తొలగించేందుకు కృషి చేసిన గొప్ప అభ్యుదయవాది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాసులు, సురేష్‌రాజు, షబ్బీర్‌అహ్మద్, అదృష్టదీపుడు, కొత్తపల్లె రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అగ్రవర్ణాలచే దళితుడి పొలంలో మొక్కలు పెరికివేత

న్యాయం చేయాలంటూ ఎమ్మెల్యేకి ఫిర్యాదు

రైల్వేకోడూరు రూరల్, జనవరి 17 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని ఓబనపల్లె పంచాయతి పరిధిలోని సర్వేనంబరు 567/3/2లో ఉన్న భూమిని దళితులకు చెందినట్లు ఉ న్నదని, కాని ఇదే గ్రామానికి చెంది న విఆర్ఒ యేసుదాసు పూర్తిస్థా యిలో అగ్రవర్ణాలకు కొమ్ముకాసి 30 సెంట్లలో భూమిలో ఆరు నెలలుగా సాగు చేసుకొంటున్న భూమిలో అదే గ్రామానికి చెందిన తనదని ఒక భూస్వామి 30 సెంట్లలో ఉన్న 80 మామిడి చెట్లను మద్యపాన ప్రియులతో ఈనెల 12న పూర్తిస్థాయిలో పెరికివేసినట్లు భూ యజమాని కూని శ్రీనివాసులు ఆవేదన వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేకోడూరు మండలంలోని ఓబనపల్లెకు చెందిన సర్వేనంబరులో ని 567/3/2లో ఉన్న డికెటి భూమిలో దళితులకు కేటాయించిన భూమి నందు 80 మామిడి చెట్లను ఏర్పాటు చేసి వాటిని సంరక్షించే సందర్భంలో అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణ కులస్తుడు ఓర్వలేక 30 సెంట్లలో ఉన్న మామిడి మొక్కలను పెరికివేసి దళితులపై నెపం వేసి ఏదోక రూపంలో దళితుడి భూమిని దోచుకోవాలనే నేపథ్యంలో వ్యవహారాలు నిర్వహిస్తున్నారని దళితుడైన కూని శ్రీనివాసులు మంగళవారం విలేకరుల వద్ద బోరున విలపించారు. ఈ సందర్భంగా ఎప్పుడైనా దళితులకు సంబంధించి భూవివాదాన్ని పరిశీలించుకోవచ్చునని, ఈ విషయాన్ని స్థానిక విఆర్ఒ యేసుదాస్ అగ్రవర్ణ కులస్తుని వద్ద నగదు తీసుకొని గోల్‌మాల్ చేస్తున్నారని పూర్తిస్థాయిలో అతనిని విచారిస్తే న్యాయం జరుగుతుందన్నారు. గతంలో ఎన్ని పంచాయతిల్లో పపనిచేస్తున్న యేసుదాసు అన్నిచోట్ల వివాదాస్పద వ్యక్తి అని వారు ప్రశ్నించారు. ముఖ్యంగా యేసుదా సును సంబందిత జిల్లా కలెక్టర్, సబ్‌కలెక్టర్‌లు విచారిస్తే ఎన్నో విషయాలు వెలుగులోకి వస్తాయని వారు పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరు ఇండ్లు నిర్మించుకోవాలి: ఎంపిడిఒ



ఎర్రగుంట్ల జనవరి 17, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఇండ్ల నిర్మాణం పై మంగళవారం మాలిపాడు గ్రామంలో లబ్దిదారులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాలపాడు గ్రామంలో లేని ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూ రయ్యా యని కావున ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఇల్లు నిర్మించుకోవాలని,పొదుపు సంఘా ల ద్వారా జగనన్న ఇండ్లకు అదనంగా 35000 నగదును కూడా రుణం అందిస్తున్నారని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జగనన్న ఇండ్ల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తున్నారని కావున లబ్దిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు గ్రామ సచివాలయ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.